ప్రజాశక్తి
శుక్రవారం 15 సెప్టెంబర్ 2023 8 పేజీలు
ఎన్‌టిఆర్ కృష్ణా

రూ.550 కోట్లతో బందరు

మెడికల్ కళాశాల నిర్మాణం

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : మచిలీపట్నం నుండి కరగ్రహారంకు వెళ్లే మార్గంలో మచిలీపట్నం వైద్య కళాశాల నిర్మితమైంది. రాష్ట్రంలో నాలుగు మెడికల్ కళాశాల నిర్మాణానికి నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనిలో భాగంగా మచిలీపట్నం మెడికల్ కళాశాలకు లెటర్ అఫ్ పర్మిషన్‌తోపాటు 150 ఎంబిబిఎస్ సీట్లతో 2023-24 విద్యా సంవత్సరం నుంచి వైద్య తరగతులు ప్రారంభించేందుకు అనుమతులు ఇచ్చింది. దీంతో మచిలీపట్నం వైద్య కళాశాలలో 150 మంది మెడికోలు వైద్య విద్యను అభ్యసించనున్నారు. ప్రభుత్వం 65 ఎకరాల విస్తీర్ణంలో రూ.550 కోట్లతో కళాశాలను నిర్మించింది. నిర్మాణ పనులను 18 నెలల వ్యవధిలో శరవేగంగా పూర్తి చేసింది. ఈ కళాశాల స్థల సేకరణకు ప్రభుత్వం 13 కోట్లు 62 లక్షల 48 వేల రూపాయలను రైతులకు చెల్లించింది. ఇప్పటి వరకు రెండు లక్షల 60 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణాలను ప్రభుత్వం పూర్తి చేసింది. 20 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో డిపార్ట్మెంటల్ బ్లోక్, 40 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో అడ్మినిస్ట్రేటివ్ బ్లోక్, 60 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో లెక్చరర్ గ్యాలరీ, 40 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఎక్సామినేషన్ లైబ్రరీ బ్లాక్, 30 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఎంబిబియస్ తొలి సంవత్సరం చదివే విద్యార్థినుల కోసం వసతి గృహం, అలాగే 30 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఎంబిబియస్ తొలి సంవత్సరం చదివే విద్యార్ధుల కోసం మరో వసతి గృహం నిర్మితమయ్యాయి. అలాగే ఆసుపత్రి ప్రాంతంలో ఓపిడి బ్లోక్‌ను లక్షా యాభై వేల చదరపు అడుగులలో స్లాబ్ దశ పూర్తి కానుంది. వచ్చే విద్యా సంవత్సరంలో ద్వితీయ విద్యా సంవత్సరం మెడికల్ కళాశాలకు 2 లక్షల 50 వేల చదరపు అడుగుల ఏరియాలో నిర్మాణాలు చేపట్టాల్సి ఉంది.

నేడు సిఎం ప్రారంభోత్సవం

మచిలీపట్నంలో నూతనంగా నిర్మించిన మెడికల్ కళాశాలను ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి శుక్రవారం ప్రారంభిస్తారని కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ తెలిపారు. విజయనగరం మెడికల్ కాలేజీ ప్రాంగణం నుంచి విజయనగరం, రాజమహేంద్రవరం, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల మెడికల్ కళాశాలలను వర్చువల్‌గా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా మచిలీపట్నం వైద్య కళాశాలలోని లెక్చరర్స్ గ్యాలరీలో ఏర్పాట్లపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. వేదిక ఏర్పాట్లను ఆరా తీశారు. అనంతరం తొలి బ్యాచ్ వైద్య విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ విజయకుమారి, వైస్ ప్రిన్సిపల్ (అడ్మిన్) డాక్టర్ ఆశాలత, వైస్ ప్రిన్సిపల్ (అకాడమిక్) డాక్టర్ స్వర్ణలత, డిఆర్ఓ వెంకటరమణ, తహాశీల్దార్ శ్రీవిద్య, డిఎంహెచ్ఓ డాక్టర్ గీతా బాయ్, ఫార్మకాలజీ అసోసియేటెడ్ ప్రొఫెసర్, బాయ్స్ హాస్టల్ వార్డెన్ డాక్టర్ నవీన్, ఎపిఎంఎస్ ఐడీసీ ఇంజినీరింగ్ అధికారులు రవీంద్ర బాబు, డిఇ నళిని పాల్గొన్నారు.

నేటి నుండి సివిల్స్ మెయిన్స్ పరీక్షలు

ఏర్పాట్లపై మాట్లాడుతున్న జెసి సంపత్‌కుమార్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : యుపిఎస్‌సి సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జాయింట్ కలెక్టర్ డా.పి. సంపత్ కుమార్ తెలిపారు. ఈ నెల 15 నుండి జరిగే పరీక్షల ఏర్పాట్లను గురువారం ఆయన నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సమీక్షించారు. ఈసందర్భంగా జెసి నగరంలోని ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 171 మంది పరీక్ష రాయనున్నారని తెలిపారు. శుక్రవారం పేపర్-1 ఎస్సయ్, 16న పేపర్ -2లో జనరల్ స్టడీస్-1, పేపర్-3లో జనరల్ స్టడీస్ -2, 17న పేపర్ -4లో జనరల్ స్టడీస్ -3, పేపర్ -5లో జనరల్ స్టడీస్ -4, 23న పేపర్ -ఏ లో ఇండియన్ లాంగ్వేజ్, పేపర్-బిలో ఇంగ్లీష్, 24న పేపర్ -6లో ఆప్షనల్ సబ్జెక్ట్ పేపర్ -1, పేపర్ -7లో ఆప్షనల్ సబ్జెక్ట్ పేపర్ -2గా పరీక్షలు నిర్వహించన్నుట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు 26 మంది ఇన్విజిలేటర్లను, ఇద్దరు వెన్యూ సూపర్‌వైజర్లు, ఐదుగురు అసిస్టెంట్ సూపర్‌వైజర్లను నియమించినట్లు చెప్పారు. ముగ్గురు విభిన్నప్రతిభావంతులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ఆర్‌టిసి వారు ఆయా రూట్‌లలో బస్సులను నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా ఇన్‌ఛార్జ్ రెవెన్యూ అధికారి, పరీక్షల కస్టోడియన్ అధికారి జి.వెంకటేశ్వర్లు పరీక్షల నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈసమావేశంలో యుపిఎస్‌సి ప్రిన్సిపల్ ప్రైవేట్ సెక్రటరీ ధేష్ దీపక్ శర్మ, ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. కె. భాగ్యలక్ష్మి, లెక్చరర్ డా. డిఎస్‌విఎస్ బాలసుబ్రమణ్యం, తహాశీల్దార్ వెన్నెల శ్రీను, యం. వెంకటరామయ్య పాల్గొన్నారు.

రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల పట్ల నిర్లక్ష్యం వీడాలి

సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి.నాగేశ్వరరావు వార్త 6లో

బుద్ధప్రసాద్‌కు 'గాడిచర్ల' అవార్డు ప్రదానం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్

ప్రజాశక్తి - మచిలీపట్నం రూరల్ : తెలుగు భాషాభివద్ధికి చేస్తున్న కార్యక్రమాలకుగాను మాజీ ఉపసభాపతి, తెలుగు భాషా సంఘం మాజీ అధ్యక్షులు మండలి బుద్ధ ప్రసాద్‌కు రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ గురువారం గాడిచర్ల హరిసర్వోత్తమరావు అవార్డును బహూకరించారు. గ్రంథాలయ ఉద్యమ పితామహులు గాడిచర్ల హరిసర్వోత్తమరావు 140వ జయంతి ఉత్సవాల సందర్భంగా గాడిచర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం మచిలీపట్నంలోని కష్ణా విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గవర్నర్ ముఖ్య అతిథిగా అవార్డును అందజేశారు. అనంతరం అవార్డు గ్రహీత మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ మాత భాషలో విద్యా విధానం ఉండాలని ఆనాడే గాడిచర్ల నొక్కి చెప్పారని గుర్తుచేశారు. 1908 లో బందరులో ఆయన శిక్షకు గురైన అంశాన్ని దష్టిలో పెట్టుకొని ఇక్కడ ఆయన 140వ జయంతి ఉత్సవాలు ఏర్పాటు చేయడం ముదావహమన్నారు. మచిలీపట్నంలో ఆనాడు విద్యాభ్యాసం చేసిన కాసు బ్రహ్మానందరెడ్డి, బెజవాడ గోపాలరెడ్డి మన రాష్ట్రానికి ముఖ్యమంత్రులుగా పని చేసిన విషయాన్ని దష్టిలో పెట్టుకొని ఇక్కడ కష్ణా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసినట్లు వివరించారు. జాతికి దారి చూపే దీప స్తంభంలా విశ్వవిద్యాలయం విద్యార్థులు తయారు కావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి అధ్యక్షుడు ఆచార్య కే.హేమ చంద్రారెడ్డి మాట్లాడుతూ 1937లో రాయలసీమ ప్రాంతం అభివద్ధికి దోహదపడే శ్రీబాగ్ ఒప్పందానికి గాడిచర్ల విశేషంగా కషి చేశారన్నారు. ఆనాడు ఆంధ్రలో అరెస్ట్ అయిన తొలి పాత్రికేయుడు (మిగతా 6లో)

ఓటర్ల జాబితా తయారీకి సహకారం అవసరం : జెసి

సమావేశంలో మాట్లాడుతున్న జెసి సంపత్‌కుమార్

ప్రజాశక్తి-విజయవాడ

తుది ఓటర్ల జాబితా తయారీకి, గడువులోగా పోలింగ్ స్టేషన్ల పునర్విభజనకు ప్రతిపాదనలు సిద్ధం చేసేందుకు జిల్లా యంత్రాంగానికి రాజకీయపక్షాలు పూర్తి సహకారం అందించాలని జాయింట్ కలెక్టర్ డా.పి. సంపత్ కుమార్ కోరారు. స్పెషల్ సమ్మర్ రివిజన్ - 2024 లో భాగంగా ఇంటింటి పరిశీలన (హౌస్ టు హౌస్ వెరిఫికేషన్), తొలగించిన ఓటర్లు, రేషనలైజేషన్ ఆఫ్ పోలింగ్ స్టేషన్స్, తదితర అంశాలపై గురువారం జాయింట్ కలెక్టర్ డా.పి. సంపత్ కుమార్ ఆయన ఛాంబర్‌లో రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 2024 జనవరి 5న ప్రచురించే తుది ఓటర్ల జాబితా రూపొందించేందుకు అవసరమైన ప్రక్రియ వేగవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. దీనిలో భాగంగా ఎన్నికల కమీషన్ నిబంధనలను పాటిస్తూ ఓటర్ల జాబితా ఇంటింటి పరిశీలన అనంతరం పునఃపరిశీలన పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇంటింటి పరిశీలనలో వచ్చిన ఫాం-6, 7, 8 క్లెయిమ్స్‌లను పరిష్కరించి అన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తున్నామన్నారు. పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ ప్రక్రియను జిల్లాలో నిర్వహిస్తున్నామన్నారు. ఆయా రాజకీయపార్టీల ప్రతినిధులు పోలింగ్ స్టేషన్ల పునర్విభజనలకు సంబంధించి ప్రతిపాదనలు, అభ్యంతరాలను తెలియజేయవచ్చున్నారు. సమావేశంలో ఇన్‌చార్జ్ డిఆర్‌వో జి. వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సిపి ప్రతినిధి వై ఆంజనేయరెడ్డి, తెలుగుదేశ పార్టీ ప్రతినిధి ఎల్ శివరాం ప్రసాద్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి పి.ఏసుదాసు బిజెపి పార్టీ ప్రతినిధులు పివి శ్రీహరి, బిఎస్‌పి పార్టీ ప్రతినిధి యం వినోద్‌కుమార్, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ డిటి రాజేశ్వరి పాల్గొన్నారు.

కొనసాగిన టిడిపి దీక్షలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న కార్యాలయం వద్ద బుద్దా వెంకన్న ఆధ్వర్యంలో ఏర్పాటైన నిరాహార దీక్షలో టిడిపి నాయకులు నాగుల్‌మీరా, పలువురు ముస్లిం మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. టిడిపి పశ్చిమ మైనార్టీ నాయకులు ఎంఎస్.బేగ్ వించిపేటలోని తన స్వగృహం వద్ద దీక్షలో పాల్గొన్నారు. **మైలవరం:** మైలవరంలోని నూజివీడు రోడ్‌లో దీక్ష కొనసాగింది. దీక్షకు మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర సంఘీభావం ప్రకటించారు. **రెడ్డిగూడెం:** టిడిపి మండల అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **నందిగామ:** మండలంలోని మునగచర్ల గ్రామంలో దీక్షలను టిడిపి మండల అధ్యక్షులు వీరంకి వీరస్వామి ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ నరసింహయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు పెమసాని అశోక్, కొల్లూరు నాగేశ్వరరావు, చిరుమామిళ్ల సుజాత పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** పట్టణంలోని కమల సెంటర్‌లో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎలమంచిలి రాఘవ ఆఫీస్ వద్ద రిలే దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, షేక్ సయ్యద్ అన్వర్, అట్లూరి వెంకటేశ్వరరావు, షేక్ ఖాసిం, మారేపల్లి శౌరి తదితరులు పాల్గొన్నారు.

నందిగామలో...

మైలవరంలో...

దుర్గమ్మను దర్శించుకున్న జోగిని శ్యామల

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రి దుర్గమ్మను జోగిని శ్యామల గురువారం దర్శించుకున్నారు. ఆలయ ఛైర్మన్ కర్నాటి రాంబాబు ప్రసాదం, అమ్మవారి చిత్రపటం అందజేశారు. దుర్గమ్మకు మహారాష్ట్రకు చెందిన ఉప్పుగుండూరి ఎల్‌డిపి శ్రీనివాస్, సునీత కుటుంబసభ్యులు 24 గ్రాముల బంగారు చైన్‌ను ఇఒ దర్భముళ్ల భ్రమరాంబకు గురువారం అందజేశారు.

నూతన పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-చందర్లపాడు: మండలంలోని పున్నవల్లి గ్రామంలో గురువారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ డాక్టర్ కోట మోహనరావు చేతుల మీదుగా 15 నూతన పింఛన్లను పంపిణీ చేశారు. **భవానీపురం:** లేబర్ కాలనీలోని కమ్యూనిటీ హాల్లో డివిజన్లో నూతనంగా విడుదలైన 42 పెన్షన్లను లబ్ధిదారులకు 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి అందజేశారు. ఈ కార్యక్రమంలో వల్లం రవికుమార్ పాల్గొన్నారు. **తిరువూరు:** మండలంలో 432 మందికి కొత్తగా మంజూరైన పింఛన్లను మండల పరిషత్ కార్యాలయాలలో ఎమ్మెల్యే కొక్కిగడ్డ రక్షణనిధి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గద్దల భారతి, జడ్పిటిసి ఎర్రమల రామచంద్రారెడ్డి, ఎంపీడీవో నాగేశ్వరరావు, ఏఎంసీ ఛైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** పట్టణంలోని 11, 15 సచివాలయాల పరిధిలో నూతనంగా మంజూరైన 26 పెన్షన్లను వైసిపి యువజన నాయకులు సామినేని వెంకట కృష్ణప్రసాద్‌బాబు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దువ్వల రామకృష్ణ, సాదుపాటి రాజు, తాళ్లూరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. చిల్లకల్లు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 340 నూతన పింఛన్లను ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండిఒ ఎం.రమేష్ బాబు, ఎల్.చిట్టిబాబు, వైఎస్ మాధవ శర్మ తదితరులు పాల్గొన్నారు. **వత్సవాయి:** మండల పరిషత్ కార్యాలయంలో లబ్ధిదారులకు నూతన పింఛన్లను ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, ఆయన సతీమణి విమలభాను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొలుసు రమాదేవి, గోడపాటి శ్రీనివాసరావు, జడ్పీటీసీ ఏసుపోగు దేవమణి తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేటలో...

చందర్లపాడులో...

16 నుండి ఆరోగ్య సురక్ష

వివిఎంసి కమిషనర్ దినకర్

ప్రజాశక్తి-విజయవాడ: నవంబర్ 6న జగనన్న ఆరోగ్యసురక్ష హెల్త్ క్యాంపు ప్రారంభమవుతుందని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. సెప్టెంబరు 16 నుంచి వార్డులో ఉన్న ప్రతి ఇంటినీ జల్లెడ పట్టి ఆరోగ్య సమస్యలను తెలుసుకుని వాటికి పరిష్కరించే గొప్ప కార్యక్రమన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. మొదటగా దశలో వలంటీర్లు, వార్డు సెక్రెటరీలు ప్రతి ఇంటికీ వెళ్లి సర్వే చేయడం, ఆరోగ్య సురక్షా కార్యక్రమం జరగబోయే రోజు, తేదీతోపాటు ఏయే కార్యక్రమాలు చేపడతామో వివరిస్తారని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకంలో ఎంప్యానెల్ అయిన ఆస్పత్రులు ఎక్కడ ఉన్నాయి ? ఎలా వెళ్లాలి ? ఉచితంగా వైద్యం అందుకోవాలంటే ఆరోగ్యశ్రీని ఎలా వినియోగించుకోవాలన్న అంశాలపై అవగాహన కలిగించే కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. తొలిదశలో వాలంటీర్లు, వార్డు సెక్రెటరీలు వచ్చి వెళ్లిన తర్వాత దశలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఏరియా వాలంటీర్లు వస్తారని చెప్పాలని అన్నారున. ఏడు రకాల టెస్టులకు సంబంధించిన విషయాలను ప్రజలతో చర్చిస్తారని తెలిపారు. ఇంట్లోనే ఏడు రకాల టెస్టులు చేసుకునే వెసులుబాటు కల్పిస్తూ బీపీ, షుగర్, హిమోగ్లోబిన్, యూరిన్ టెస్టుతోపాటు స్పూటమ్ (కఫం)టెస్ట్, ఫీవర్ కేసులుంటే మలేరియా, డెంగ్యూ పరీక్షలు కూడా నిర్వహిస్తారని తెలిపారు. ఈ టెస్టుల రిజల్ట్ ఆధారంగా... మొబైల్ యాప్‌లో ఇలా సేకరించిన డేటాను అప్‌డేట్ చేస్తారని, ఆ తర్వాత ప్రతి ఇంటికి, పేషెంట్‌కి ఒక కేష్ షీట్ కూడా జనరేట్ అవుతుందని తెలిపారు. ఈడేటా హెల్త్ క్యాంపు జరిగేనాటికి ఉపయోగపడుతుంది. మూడో మరోసారి ఓరియెంటేషన్ కార్యక్రమం ఉంటుందన్నారు. అంటే హెల్త్ క్యాంప్ జరగబోయే 3 రోజుల ముందు వాలంటీర్, గహసారధులు, ప్రజా ప్రతినిధులు ఆ వార్డులో మరోసారి గుర్తు చేస్తారని తెలిపారు. నాలుగో దశలో హెల్త్ క్యాంపు నిర్వహిస్తారని, ప్రతి వార్డులో ఒక రోజు హెల్త్ క్యాంపు ఉంటుందని పేర్కొన్నారు. 45 రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోనూ హెల్త్ క్యాంపులు నిర్వహిస్తారని తెలిపారు. పట్టణాల్లో అర్బన్ హెల్త్ క్లినిక్స్‌ను ఒక యూనిట్‌గా తీసుకుని హెల్త్ క్యాంపు నిర్వహిస్తారని తెలిపారు. జల్లెడ పట్టిన వార్డులో ఫ్యామిలీ డాక్టర్ పూర్తిగా బాధ్యత తీసుకుని ఆ వార్డులను మ్యాపింగ్ చేసి... ఆ వార్డులో ప్రతి ఇంట్లో ఏ సమస్యలున్నాయనేది తెలుసుకుని వార్డు క్లినిక్ ద్వారా వాటిని పరిష్కరిస్తారని తెలిపారు. వార్డు క్లినిక్‌ల ద్వారా ఆ వార్డులను ఆరోగ్యపరంగా చేయిపట్టుకుని నడిపించే కార్యక్రమం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ ప్రక్రియకు ప్రజలంతా సహకరించాలని కమిషనర్ కోరారు.

ఆంధ్ర ఆసుపత్రిలో నవజాత శిశువుకు అరుదైన చికిత్స

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: నగరంలోని ఆంధ్ర హాస్పటల్స్‌లో నవజాత శిశువుకు అరుదైన శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించినట్లు ఆంధ్ర హాస్పటల్ డైరెక్టర్, చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పి.వి. రామారావు తెలిపారు. గవర్నరుపేటలోని ఆంధ్ర హాస్పటల్స్ నందు గురువారం ఉదయం విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 రోజుల నవజాత శిశువుకు రాష్ట్రంలోనే మొదటిసారిగా అరుదైన సర్జరీ చేసినట్లు తెలిపారు. ఆకివీడుకు చెందిన దంపతులకు పుట్టిన శిశువుకు గ్లూకోజ్ లెవన్స్ తగ్గడం వలన అక్కడి వైద్యులు నగరంలోని ఆంధ్ర హాస్పటల్స్‌కు మెరుగైన చికిత్స కోసం పంపించారన్నారు. పుట్టినపుడు బరువు 4.47 కేజీలు ఉండగా మూడవ రోజుకు ఇంటికి పంపించారని ఆరవ రోజు నుండి బేబి పాలు సరిగా తీసుకోకపోవడం వలన ఆకివీడు పిల్లల హాస్పటల్‌కు వెళ్లారన్నారు. అక్కడ రక్తంలో గ్లూకోజ్ లెవల్స్ తగ్గడం , ఇన్సులిన్ లెవల్స్ ఉండవలసిన దానికన్నా ఎక్కువ ఉండటం వలన చికిత్స కొసం ఆంధ్ర హస్పాటల్స్‌కు పంపించారని తెలిపారు. ఆంధ్ర హాస్పటల్స్‌కు రాగానే పూర్తి స్థాయి వైద్య పరీక్షలను నిర్వహించి బేబికి గ్లూకోజ్ పెంచడానికి మందులు వాడవలసిన అవసరం వచ్చిందన్నారు. ఈమందులతో కూడా గ్లూకోజ్ లెవల్స్ తగ్గుతూ ఉండటం వలన, ఎంఆర్ఐ , పెట్ స్కాన్‌లను చేసినట్లు తెలిపారు. దానిలో పాన్‌క్రియాస్ గ్రంథిలో ఇన్సులినోమా అనే గడ్డ ఉన్నట్లుగా నిర్ధారణకు వచ్చినట్లు తెలిపారు. పిల్లల సర్జన్ డాక్టర్ మేఘన, ఆధ్వర్యంలో ఆపరేషన్ చేసి ఇన్సులిన్‌ని తయారుచేసే పాన్‌క్రియాస్ గ్రంథిని 90 శాతంపైగా తీసివేసినట్లు తెలిపారు. రెండు రోజులు వెంటిలేటర్ మీద ఉంచి ఇంటెన్సివ్ కేర్‌లో 14 రోజులు చికిత్స తరువాత ఇపుడే బేబీ మామూలుగా ఉందని తెలిపారు. హాస్పటల్ నుండి కూడా డిశ్చార్జి చేసినట్లు తెలిపారు. సమావేశంలో పిల్లల సర్జన్ డాక్టర్ మేఘన, నియోనాటాలజిస్టు డాక్టర్ భూజాత పాల్గొన్నారు.

'జాతీయ సమైక్యతకు హిందీ దోహదం'

ప్రజాశక్తి-తిరువూరు: హిందీ భాష పౌరులలో జాతీయ సమైక్యత పెంచడానికి దోహదపడుతుందని విశ్రాంత హిందీ ఉపాధ్యాయులు, తిరసం ప్రధాన కార్యదర్శి రేపాక రఘునందన్ అన్నారు. మండలంలోని గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో హిందీ భాషా దినోత్సవాన్ని ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు జి.ఆదిలక్ష్మి, హిందీ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. మునుకున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో కూడా హిందీ భాషా దినోత్సవం నిర్వహించారు. హిందీ ప్రచారక్ రేపాక రఘునందన్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బివివి భద్రరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-వన్‌టౌన్:** వన్‌టౌన్ కొత్తపేటలోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో రోటరాక్ట్ క్లబ్ ఆధ్వర్యంలో హిందీ దివాస్ వేడుకను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోటరాక్ట్ క్లబ్ ఫాకల్టీ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.నరేష్, ప్రిన్సిపాల్ డాక్టర్ జే. లక్ష్మీనారాయణ, రోటరాక్ట్ క్లబ్ ప్రెసిడెంట్ కె. సాకేత్, వైస్ ప్రెసిడెంట్ ఉమా, సర్వీసు డైరెక్టర్ భావన, సార్జంట్ మనోజ్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.పతంజలి శాస్త్రి, డైరెక్టర్ ప్లేస్‌మెంట్స్ డాక్టర్ ఎస్.మణికంఠ పాల్గొన్నారు. శ్రీవిద్యాంజలి హైస్కూల్లో హిందీ పండితులు ఖమర్ జహాన్, జాబీనా, రేష్మలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీవిద్యాంజలి హైస్కూల్ ప్రిన్సిపాల్ పుప్పాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం హిందీలో విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. **ప్రజాశక్తి-ఎడ్యుకేషన్:** శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల హిందీ విభాగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆచార్య భైవరభట్ల నారాయణరావు హిందీ విశిష్టత గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల హిందీ విభాగాధిపతి అనుమోలు రామలక్ష్మి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.కల్పన, డైరెక్టర్ డాక్టర్ టి.విజయలక్ష్మి పాల్గొన్నారు. మొగల్‌రాజపురంలోని పిబి సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్, దక్షిణ భారత హిందీ ప్రచార సభ పిజి విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పేరిశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఆంధ్రా లయోలా కళాశాలలో మేరిస్ స్టెల్లా కళాశాల హిందీ విభాగాధిపతి బి.కరుణ హారిక, వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ జి.కిరణ్, విమల్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంచికచర్ల:** అమ్రితసాయి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు క్విజ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ సుంకర రాము, భీమాల వినోద్ కుమార్, ఎర్రమరెడ్డి త్రివేణి, కరెస్పాండంట్ కె రామ్మోహన్‌రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ విద్యాంజలిలో...

దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ కళాశాలలో...

తిరువూరులో...

రాష్ట్ర కౌన్సిల్ సమావేశ గోడపత్రిక ఆవిష్కరణ

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : అక్టోబర్ 1న ఎపి రెవెన్యూ ఉద్యోగుల 17వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నట్లు ఎపి రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం స్థానిక రెవెన్యూ భవన్ లో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అక్టోబర్ 1వ తేదీన జరిగే కౌన్సిల్ కు రాష్ట్రంలో ఆఫీస్ సబార్డినేట్ నుండి డిప్యూటీ కలక్టర్ క్యాడర్ వరకు ప్రతి ఒక్క ఉద్యోగి పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. సెప్టెంబర్ 30 న రెవిన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన ప్యానల్ ఎన్నిక లాంఛనంగా జరగబోతుందని తెలిపారు. ఇందుకు సంబంధించి ఎన్నికల అధికారి పి వి.నరసింహారావు వ్యవహరిస్తార న్నారు. ఈ నేపధ్యంలో ఎన్నకల నోటిఫికేషన్ విడుదల చేశారు. సెప్టెంబర్ 30వ తేదీ ఉదయం 10 గంటల నుండి 4 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారని, తదుపరి ఎన్నక ఉంటుందన్నారు. రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటును దష్టిలో ఉంచుకుని 21 సభ్యుల స్థానాలను 30కి పెంచుతూ తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కౌన్సిల్ కు సంబంధించి గోడపత్రికలను ఆవిష్కరించారు.

ఉద్యోగుల పై పని భారం తగ్గించాలి

రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులపై పనిభారం బాగా పెరిగిందని దీనివల్ల ఉద్యోగులకు మానసిక ఒత్తిడిలో పాటు ఆర్థిక ఒత్తిడికి గురై అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వ సూచించిన గైడ్లెన్స్ ప్రకారం జిల్లా కలెక్టర్లు పని విధానాన్ని పాటించక ఒక పని పూర్తి అవ్వకుండానే మరొక పని అప్పగించి ఉద్యోగులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్న తీరును ఖండించారు. రెవెన్యూ ఉద్యోగులు ఎల్లప్పుడూ పని చేయడానికి సంసిద్ధంగానే ఉంటారని, కానీ మూడు నెలల కాలంలో అవ్వాల్సిన రీ సర్వే లాంటి పనిని 15 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేయడం తగదని తెలిపారు. ఈ విషయంలో కొంతమంది కలక్టర్ లు అత్యుత్సాం చూపిస్తున్నారని ఈ విషయంపై త్వరలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసి తెలియజేస్తామన్నారు. ఈ సమావేశంలో సంఘ నాయకులు,సతీష్, ఆంజనేయ కుమార్, శ్యామ్ నాథ్, శివ శంకర్,పి. శ్రీనివాసరావు, సిపిఎస్ ఉద్యోగ సంఘ నాయకులు పి.సత్యనారాయణ, కష్ణ మూర్తి,తదితరులు పాల్గొన్నారు.

నేడు కోడూరులో 'జగనన్నకు చెబుదాం' : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఈనెల 15వ తేదీన అవనిగడ్డ నియోజకవర్గంలోని కోడూరు మండల కేంద్రంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇకపై ప్రతి బుధవారం, శుక్రవారం ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం సంబంధిత మండల కేంద్రాల్లో మాత్రమే జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ప్రజల నుండి మధ్యాహ్నం వరకు అర్జీలు స్వీకరించి అనంతరం జిల్లా అధికారులు గ్రామాల్లో పర్యటించి వారి శాఖలకు సంబంధించిన అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించేందుకు కషి చేస్తారన్నారు.ఈ కార్యక్రమం గురించి ప్రజలందరికీ తెలిసేందుకు వీలుగా మండలంలో దండోరా, వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా విస్తతంగా ప్రచారం చేయవలసినదిగా సంబంధిత మండల అధికారులకు కలెక్టర్ సూచిం చారు. కోడూరు మండలంలోని ప్రజలు ఈ కార్యక్ర మాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

క్విజ్ విజేతలు

లిటిల్ ఫ్లవర్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడ డివిజన్‌స్థాయి క్విజ్ పోటిలలో లిటిల్ ఫ్లవర్ విద్యార్థులు ఇనపకుతిక సాయినాగరాజేశ్వరరాజు, కనకమణికార్తికేయ, వీరమల్ల పావని, రొంపిచర్ల ముగ్ధలతో కూడిన టిమ్ ప్రథమస్థానం సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ సిహెచ్ నితిన్, ప్రిన్సిపల్ బి.రాఘురామయ్యలు గురువారం అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గణపతి ఉత్సవాలకు ఆహ్వానం

ప్రజాశక్తి-గుడివాడ : శ్రీ విఘ్నేశ్వరస్వామి వారి ఆశీస్సులతో ఈ ఏడాది గణపతి నవరాత్రి మహెూత్సవాలు విజయవంతంగా జరగాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. గురువారం శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో నిర్వహించనున్న వినాయక చవితి వేడుకల్లో పాల్గొనాల్సిందిగా దేవస్థాన కమిటీ చైర్మన్ గంటా చంద్రశేఖర్, కమిటీ సభ్యులు బంటుమిల్లి సూర్యనారాయణలు మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నానికు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చిన్న పెద్ద ఉత్సాహంగా పాల్గొనే పండుగల్లో ఒకటైన శ్రీ వినాయక చవితి వేడుకలను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షిం చారు. దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అవినీతికి తావులేకుండా పథకాలు : ఎంఎల్‌ఎ

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమేష్ బాబు

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్రంలో చేసిన మంచి పనులు ప్రజలకు చెప్పుకొనే దమ్ము చంద్రబాబు నాయుడుకి ఉందా అని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు సవాల్ విసిరారు. గురువారం పంచాయతీ కార్యాలయం వద్ద మండలంలో నూతనంగా మంజూరైన పంపిణీ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు. కులం మతం, పార్టీ చూడకుండా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్ దేశానికి రోల్ మోడల్ గా నిల్చారన్నారు. చంద్రబాబు తప్పు చేశారు కాబట్టి జైల్లో ఉండాల్సి వచ్చిందని ఆయనపై ఎవరికి కక్ష సాధింపు లేదన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేశామని గొప్పలు చెప్పుకునే చంద్రబాబు తన హయాంలో ఈ మంచి పనులు చేశామని చెప్పుకునే ధైర్యం లేద న్నారు. మంచి జరిగితేనే ఆదరించమని సీఎం జగన్ దమ్ముగా చెబుతున్నారని ఇలా చెప్పాలంటే ఎంతో ధైర్యం కావాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ కార్యక్రమం ఎలాంటి అవనితి అక్రమాలకు తావు లేకుండా నేరుగా లబ్ధిదారుడి ఇంటికే చేరుతుందని ఎమ్మెల్యే చెప్పారు. ఈ సందర్భంగా 150 మంది లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతి దేవి, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, అవనిగడ్డ, పులిగడ్డ, దక్షిణ చిరువోలులంక సర్పంచులు గో రుముచ్చు ఉమా, దాసరి విజయ్ కుమార్, సనక సుబ్రహ్మణ్యం, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు గోళ్ళ కష్ణకుమారి, ఉప సర్పంచ్ కోడూరు సత్యనారాయణ పాల్గొన్నారు.

హిందీ జాతీయ భాషా దినోత్సవం

మచిలీపట్నంఅర్బన్ : స్థానిక నోబుల్ కళాశాలలో గురువారం హిందీ జాతీయ భాషా దినోత్సవాన్ని (హిందీ దివస్) ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్ జె ఎర్నెస్ట్ మాట్లాడుతూ జాతీయ భాష దేశ సమైఖ్యతకు ప్రతీక అన్నారు. యవత జాతీయ భాషాభివద్ధికి కషి చేయాలని పేర్కొన్నారు. నేర్చుకోవాలన్న తపన ఉంటే సాధ్యం కానిది లేదన్నారు. హిందీ శాఖాధిపతి డా. పి శాంతి మాట్లాడుతూ హిందీ భాష ప్రాముఖ్యతను వివరించారు. నేర్చుకుంటే దేశంలో ఎక్కడైనా జీవించ వచ్చన్నారు. మాతభాష తరువాత హిందీకి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి ఎ లాల్ బహదూర్ శాస్త్రి, తెలుగు విభాగాధిపతి ఎన్. నాగ వాణి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-బంటుమిల్లి** : బంటిమిల్లిలో సెయింట్ జాన్స్ లో జాతీయ భాష దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ సాబుజాన్ పాల్గొని మాట్లాడుతూ మన దేశ స్వతంత్ర ఉద్యమంలో పాల్గొనడానికి హిందీ భాష ఎంతగానో దోహద పడిందన్నారు. అనంతరం విద్యార్థి విద్యార్థులు హిందీలో కవితలు, పాటలు, పద్యాలు పాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల నందిగామ తిరుమల, వి. స్వాతి, జహీదా, నిర్మల పాల్గొన్నారు

వైసిపి అంతం తప్పదు : రావి

ప్రజాశక్తి-గుడివాడ : రాష్ట్రం, గుడివాడలోను వైసిపి అంతం తప్పదని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వారావు అన్నారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి, జనసేన పార్టీ ఇన్చార్జులు రావి వెంకటేశ్వరరావు, బూరగడ్డ శ్రీకాంత్ పార్టీ నేతలతో కలిసి విలేకర్లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ప్రకటన రాష్ట్రానికి శుభ పరిణామం అన్నారు. గుడివాడలో, రాష్ట్రంలో ఇక వైసిపి అంతం తధ్యమని, ఇన్నాళ్లు పాలన ఎలా చేయాలో తమకు చూపించారని, ఇంతకు రెండింతలు తామేంటో చూపిస్తామని హెచ్చరించారు. 2019 ఎన్నికల్లో గుడివాడలో గ్లాస్ గుర్తు లేకపోవడం వల్లే, కొడాలి నాని గెలిచాడని టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి చేతిలో గుడివాడలో వైసీపీ ఓటమి తప్పదన్నారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సాయన పుష్పవతి, జనసేన నేతలు కొదమల గంగాధర్, సాయనరాజేష్, వేమూరి త్రినాథ్ పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : ఉంగుటూరు మండలం ఆత్కూరు స్వర్ణభారతి ట్రస్ట్ లో గురువారం యాక్సెస్ టు జస్టిస్ కైలాష్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్, వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో బాల్య వివాహాల వ్యతిరేకత కోసం అవగాహన ప్రతిజ్ఞ కార్యక్రమం చేయించారు. ఈ కార్యక్రమంలో వాసవ్య మహిళా మండలి కష్ణ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ అమల మాట్లాడుతూ యువత క్రమశిక్షణతో కూడిన ప్రవర్తన కలిగి ఉండాలని, తల్లిదండ్రులు గురువుల పట్ల విధేయత కలిగి ఉండాలన్నారు. బాల్య వివాహాల పట్ల యువత తల్లిదండ్రులు చైతన్యం కలిగి ఉండాలని, తల్లిదండ్రులకు అవగాహన కలిగే విధంగా యువతే చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎడ్యుకేషనల్ హెడ్ జీ.అంకమరావు, బి. కుమారి, డి. ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

పాపారావును పరామర్శిస్తున్న నాగిరెడ్డి, ఎంఎల్ఎ రమేష్‌బాబు

పాపారావు కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటశాల మండలం, దాలిపర్రు గ్రామ ప్రముఖ రైతునాయకులు, కెసిపి చెక్కర కర్మాగారం కార్మిక సంఘం అధ్యక్షులు మిక్కిలినేని పాపారావు రెండవ కుమారుడు మిక్కిలినేని శేషగిరిరావు అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న ఏపీ వ్యవసాయ మిషన్ వైస్ ఛైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి, ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబులు దాలిపర్రులో పాపారావును, మిక్కిలినేని మధులను పరామర్శించి శేషగిరిరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శేషగిరిరావు మరణం గురించి అడిగి తెలుసుకున్న నాగిరెడ్డి, ఎమ్మెల్యే రమేష్ బాబు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.పాపరావును పరామర్శించిన వారిలో సర్పంచ్ డోకిపర్తి శాంతకుమారి, కూనపురెడ్డి శ్రీనివాసరావు, జడ్పీ మాజీ వైస్ ఛైర్మన్ గొర్రెపాటి రామకష్ణ, తదితరులు ఉన్నారు.

ఓవరాల్ ఛాంప్ గొల్లనపల్లి జట్టు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల లో జరిగిన మండల స్థాయి పోటీలలో ఓవరాల్ ఛాంపియన్ షిప్‌గా గొల్లనపల్లి హైస్కూల్ జట్టు నిలిచింది. రెండు రోజులపాటు ఈ పోటీలు గన్నవరంలో జరిగాయి. రోటరీ క్లబ్ అధ్యక్షులు జాస్తి విజయ భూషణ కుమార్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. క్రీడాకారుల్లో క్రీడాశక్తిని వెలికి తీయడానికి పోటీలు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు.

విద్యార్థికి ఆర్థిక సహాయం

ప్రజాశక్తి హనుమాన్ జంక్షన్ : ఏలూరు సి ఆర్ రెడ్డి పాలిటెక్నిక్ కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థి బురిడి ప్రేమ్ సాగర్ హనుమాన్ జంక్షన్ లో ఉదయం పూట పేపర్ లు వేస్తుంటాడు. ఇదే క్రమంలో గత శనివారం రోడ్ ప్రమాదం జరిగింది. విజయవాడ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అతనికి వైద్య ఖర్చుల నిమిత్తము మానవతా సంస్త నుండి 10,000 వేల రూపాయల తో పాటు ప్రతేకంగా మారుబోయిన, జే.వి వి. సత్యనారాణ, గణేష్ బాబు, రాజేశ్వరరావు, నారాయణరావు, రామచంద్రరావు, సుబ్బాచారి అందించిన సహాయంతో కలిపి మొత్తం 15,500 వేల రూపాయలు మానవత చైర్మన్ మారుబోయిన కోటేశ్వరరావు ప్రేమ్ సాగర్ తండ్రి శంకరం కు గురువారం అందజేశారు .ఈ కార్యక్రమంలో మానవతా అధ్యక్ష కార్యదర్శులు కూరెళ్ళ సుబ్బాచారి, కళ్ళేపల్లి నారాయణరావు నారాయణరావు , ట్రజరర్ పాబోలు సుధాకర్ బాబు, వేగిరెడ్డి సూర్యనారాయణ, దయాల ప్రభాకరరావు,వడ్డీ రాజేశ్వరరావు పాల్గొన్నారు.

ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి-నందిగామ: ఎన్నికల సంగ్రామానికి వైసిపి శ్రేణులు సిద్ధంగా ఉండాలని నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్‌మోహన్‌రావు, ఎంఎల్‌సి మొండితోక అరుణ్‌కుమార్ అన్నారు. నందిగామ పట్టణంలోని శ్రీకరం ఫంక్షన్ హాల్లో సచివాలయ కన్వీనర్లతో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు వైసీపీ పాలన పట్ల సంతప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. రానున్న వారం రోజుల్లో నందిగామ నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో గహ సారథులు, బూత్ ఏజెంట్లతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తామన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ జగన్‌మోహనరావు

రోడ్లు అధ్వానం... పట్టని ప్రభుత్వం

జాతీయ రహదారిపై గుంతలు

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ నియోజకవర్గం లో రహదారులు ఆద్వాన్నంగా ఉన్నాయి. యముని నివాసానికి చేరడానికి దగ్గర దారిగా చందాపురం దగ్గర గల బ్రిడ్జి మారింది. నందిగామ నుండి చందర్లపాడు వెళ్ళే మార్గం లో గల నల్ల వాగు బ్రిడ్జి ఆద్వాన్నంగా ఉంది. ఈ ప్రాంతంలో ఎక్కువగా సుభాబుల్, ఇషుక లాంటి అత్యధిక బరువైన వాహనాలు నిత్యం తిరుగుతూ అత్యంత రద్దీ గా ఉండటం తో పాటు భరువైన వాహనాల మూలంగా సదరు లోబ్రిడ్జ్ కూలిపోయే పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం ఈ బ్రిడ్జి పై ఏర్పడే పరిస్థితుల కారణంగా ఏవిధమైన ప్రమాదాలు జరగక ముందే సంభదిత అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. విజయవాడ-హైదరాబాదు జాతీయ రహదారి నందిగామ వై జంక్షన్ వద్దా రహదారి ధ్వంసం ఐ డొంక రోడ్డు మాదిరిగా దర్శనమిస్తుంది. ఈ రహదారిపై నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్న రద్దీ ఎక్కువగా ఉంది.

నందిగామలో దుస్థితి

కిలోమీటర్ పైగా జాతీయ రహదారి విస్తరించకుండా అధికారులు రోడ్డు విస్తరణ నిర్మాణ పనులు ఆపేశారు. రోడ్డు విస్తరణకు భూములు ఇచ్చిన రైతులకు నష్టపరిహారం వ్యవహారం తేలకపోవడంతో పనులు ఆగిపోయినాయి. ఈ రోడ్డు విస్తరణ పనులు ముందుకు సాగడంలో అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడంలేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. జాతీయ రహదారి పై ఏర్పడిన గుంటలు పూడ్చటానికి పోలీస్ అధికారులు అప్పుడప్పుడు మరమ్మతులు చేయించిన మళ్లీ రహదారి పూర్తిగా గుంటలు పడి ధ్వంసం అవుతున్నది. అధికారులు స్పందించి రైతులకు ఇవ్వాల్సిన నష్టభారాలను చెల్లించి రహదారి విస్తరణ పనులు చేయించాలని తాత్కాలిక మరమ్మతులు కూడా తక్షణమే చేయించాలని ప్రజలు కోరుతున్నారు. కంచికచర్ల వీరులపాడు మండలం పెద్దాపురం వరకు సుమారు 14.5 కిలోమీటర్ల వరకు ఆర్ అండ్ బి రహదారి గత ఏడాది 18 కోట్ల వ్యయంతో అభివద్ధి చేశారు. కంచికచర్ల భావన థియేటర్ వద్ద కిలోమీటర్ వరకు రోడ్డు అభివద్ధి చేయకుండా వదిలేశారు. పెద్ద పెద్ద గుంటలతో రహదారి

చందాపురం నల్లవాగు బ్రిడ్జిపై ప్రమాదకరంగా ఉన్న రోడ్డు

పూర్తిగా వాహనాల రాకపోకలకు తీవ్ర అగాధం కలుగుతుంది. రహదారి తాత్కాలిక మరమతులకు 9 లక్షలు మంజూరు చేయాలని అధికారులు ప్రతిపాదన పంపిన ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదు. నందిగామ చందర్లపాడు వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా గుంటల పడి ప్రజలు వెళ్లడానికి సైతం తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముప్పాళ్ళ వద్ద రహదారి పూర్తిగా ధ్వంసం కావడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. కోనాయపాలెం గ్రామం నుండి పెద్దవరం వెళ్లే రహదారిలో గత కొన్ని సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదురవుతున్నా పట్టించుకోవడంలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అధిక పన్నులపై వైసిపి వినతి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి మున్సిపాలిటీలో అధికారుల నిర్లక్ష్యం వల్ల సౌకర్యాలు లేకపోగా పన్నులు మాత్రం భారీగా విధిస్తున్నారని వైసిపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం కొండపల్లి మున్సిపల్ కమిషనర్‌కు ఆశీళ్లు రద్దు చేయాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొండపల్లి మున్సిపాలిటీలో ఈ మధ్యకాలంలో చిన్న వ్యాపారస్తులపై వేస్తున్న ఆశీళ్లను వెంటనే రద్దు చేయాలని కోరారు. ఎన్టిటిపిఎస్, ఏపీహెచ్ఎంఎల్ లాంటి సంస్థల నుంచి రావాల్సిన బకాయిల్ని వసూలు చేయకుండా వారి నుంచి రావలసిన సిఎస్సార్ నిధులను రాబట్టకుండా పేద ప్రజలపై పన్నుల రూపంలో వసూళ్లు చేయటం తగదన్నారు. జగన్ ఆశయాలకు తూట్లు పొడిచే విధంగా అధికారుల వ్యవహార శైలి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు కౌన్సిలర్ చంద్రం, వైసిపి నాయకులు నల్లమోతు ప్రసన్న బోస్, వేములకొండ సుబ్బారావు, కొంచెం జయరాజు, జగన్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు మంద నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న వైసిపి నాయకులు

క్రీడాకారులకు అభినందన

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు మండల స్థాయిలో డాక్టర్ బిఅర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో జరిగిన ఆటల పోటీలలో కోకిలంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మెరుగైన ప్రతిభను కనబరిచారని వ్యాయామ ఉపాధ్యాయురాలు జి.అనిత తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులను అభినందించారు. ఈ ఆటలలో మండల స్థాయిలో అండర్ 17 ఏ భాగంలో టెన్నికాయిడ్, బాల్ బ్యాట్మెంటన్ (బాయ్స్) పోటీలకు ఎంపికయ్యారన్నారు. అండర్ 17 కోకో (బాలురు) విభాగంలో, అండర్ 17 కబడ్డీ, అండర్ 17 బాల్ బ్యాడ్మింటన్ లో, అండర్ 14 కోకో విభాగాలలో విడివిడిగా విద్యా ర్థులు ఎంపికయ్యారన్నారు.

ఇందిరా దత్తు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: కెసిపి సిమెంట్ సంస్థల చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఇందిరా దత్తు జన్మదిన వేడుకలు గురువారం మండలంలోని కే అగ్రహారం ఎంపీయుపి స్కూల్, అంగన్వాడి కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పేరికే నరసింహం, అనుముల రాములు, వశిష్ట, వేదాద్రి, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని లక్ష్మీ భార్గవి, మాజీ ఎంపీటీసీ సభ్యులు గుండ్ల కష్ణారావు కష్ణారావు, అంగన్వాడి వర్కర్లు నాగచంద్రిక, బేబీ రాణి, కుమారి, వనజ తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి'

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని ధర్మవరప్పాడు తండా గ్రామంలోనిమండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను మండల విద్యాశాఖాధికారి ఎల్.చిట్టిబాబు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ ధారవత్ తావురియ 9 వేల రూపాయలు విలువైన విద్యార్థుల ఫోటో గుర్తింపు కార్డులను ఎంఈఓ చిట్టిబాబు చేతులు మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని కసుకుర్తి మంగతాయమ్మ, సుజాత, ఆరోగ్య మేరి, దయామణి, మాజీ ఎంపీటీసీ ధారవత్ రవీంద్రనాయక్, భూక్యా సక్రు నాయక్ పాల్గొన్నారు.

గాడిచర్లకు నివాళి

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్ల శాఖ గ్రంథాలయంలో గురువారం గ్రంథాలయ ఉద్యమ నాయకుడు గాడిచర్ల హరిసర్వోత్తమ 140వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గాడిచర్ల చిత్రపటానికి గ్రంథాలయాధికారి అల్లూరు రామచంద్రుడు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిడిసి నిర్వాహకులు ఆకుల పెరయ్య, బాల కోటయ్య, స్వీపర్ ఏలేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

మనస్థాపంతో నవ వరుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-గంపలగూడెం: మనస్తాపంతో నవ వరుడు మృతిచెందిన ఘటన ఊటుకూరులో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఊటుకూరు గ్రామానికి చెందిన జక్కుల కనకారావు కుమారుడు వంశీకి ఖమ్మం జిల్లా బోనకల్లు మండలం రావినూతల గ్రామానికి చెందిన జొన్నలగడ్డ అఖిలతో ఈ నెల మూడో తేదీన వివాహమైంది. సుదీర్ఘంగా ఫోన్ మాట్లాడుతున్న అఖిలను వంశీ ప్రశ్నించాడు. తాను మరో వ్యక్తిని ప్రేమిస్తున్నట్లు చెప్పింది. దీనిపై ఇరు కుటుంబాల పెద్దలు మాట్లాడుతున్న సమయంలో ప్రేమించిన వ్యక్తి వచ్చి వంశీతో అవహేళనగా మాట్లాడాడు. మనస్తాపానికి గురైన వంశీ గడ్డి మందు తాగి ఇంటికి చేరుకున్నాడు. కుటుంబ సభ్యులు గమనించి 13న ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. గంపలగూడెం ఎస్ఐ పి.రాంబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు ఆటల పోటీలు

ప్రజాశక్తి-వీరులపాడు: మండలం జుజ్జూరు జిల్లా పరిషత్ పాఠశాలలో మండల స్థాయి ఆటలు పోటీలు అ నెల 15, 16 తేదీల్లో నిర్వహిస్తున్నట్టు ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ ప్రకటనలో తెలిపారు. 14 సంవత్సరాల నుండి 17 సంవత్సరాల విద్యార్థులు మాత్రమే క్రీడల్లో పాల్గొనాలని తెలిపారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా విద్యాశాఖాధికారి రేణుక

సైన్స్ కాంగ్రెస్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్-2023 పోస్టర్‌ను జిల్లా విద్యాశాఖాధికారి సి.వి.రేణుక గురువారం నగరంలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని సైన్సు పట్ల ఆసక్తి కలిగించడంతో పాటు, విద్యార్థులను పరిశోధనా రంగంవైపు ప్రోత్సహించాలనేదే ఈ బాలల సైన్స్ కాంగ్రెస్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. బాల శాస్త్రవేత్తలను భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఇందులో భాగంగా ఈనెల 15వ తేదీ శుక్రవారం నగరంలోని ఆంధ్రా లయోలా కళాశాలలో జరిగే ఓరియంటేషన్ కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు పాల్గొనాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ఉదయం 9 గంటల నండి మద్యాహ్నం 12 గంటల వరకు, ప్రయివేటు పాఠశాలల టీచర్లకు మద్యాహ్నం ఒంటి గంట నుండి సాయంత్రం 4 గంటల వరకు జరగుతుందన్నారు. ప్రతి పాఠశాల నుండి ఒక సైన్సు టీచర్, హాజరై జిల్లా నుండి అత్యుత్తమ ప్రాజెక్టులు తయారు చేయించాలని కోరారు. ఈ సంవత్సరం పోఖల్ థీమ్ ఆరోగ్యం, శ్రేయస్సు కోసం పర్యావరణ వ్యవస్థను అర్థం చేసుకోవడం అనే థీమ్ ఉందని, 6 నుండి 10వ తరగతి విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. అత్యుత్తమమైన ప్రాజెక్టులు రాష్ట్రస్థాయికి, రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనపరచిన వారికి జాతీయ స్థాయికి ఎంపిక చేయబడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ కో ఆర్డినేటర్ మైనం హుస్సేన్, విజయవాడ ఉప విద్యాశాఖాధికారి కుమార్, రిసోర్స్ పర్సన్లు వి.టి.ఆర్. నెహ్రూ, పి.నాగేశ్వరరావు, ప్రసాద్‌బాబు పాల్గొన్నారు.

అర్జూ గోస్టర్ డాట్ కామ్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

రిటైల్ టెక్ ప్లాట్‌ఫారమ్ అర్జూ గోస్టర్.కామ్‌ను ప్రారంభించినట్లు అర్జూ వ్యవస్థాపకుడు, సీఈవో ఖుష్నుద్ ఖాన్ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివరాలను తెలిపారు. పండుగల సీజన్ సమీపిస్తున్నందున, భారతీయ దుకాణదారులు, ఆఫ్‌లైన్ రిటైలర్‌ల మధ్య మంచి సంబంధాన్ని ఏర్పరచుకోవడానికి ఇది సహాయ పడుతుందన్నారు. గృహోపకరణాల కొనుగోలు కోసం రూపొందించబడిన ప్లాట్‌ఫారమ్‌లో ప్రత్యేకమైన ఇన్-స్టోర్ అనుభవాన్ని పొందుపరిచినట్లు పేర్కొన్నారు. ఈ ప్లాట్‌ఫారమ్ వినియోగదారులకు నిపుణుల సహాయాన్ని పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. కొనుగోలు చేసిన ప్రతి గృహోపకరణానికి జీవితకాల సంరక్షణ ఉంటుందన్నారు. కొనుగోలులో భాగంగా ఇంటిగ్రేటెడ్ ప్రోడక్ట్ ఇన్‌స్టాలేషన్‌తో పాటు, ప్రొడక్ట్ లైఫ్-సైకిల్ కేర్ సొల్యూషన్‌గా, డోర్‌స్టెప్ సర్వీస్ కోసం ఏదైనా అప్లయెన్సెస్ బ్రేక్‌డౌన్ అయినప్పుడు కస్టమర్‌లు తక్షణ సర్వీస్ రిక్వెస్ట్‌ను కూడా అందజేసేందుకు వీలు కల్పిస్తుందని తెలిపారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించండి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: ప్రభుత్వ హాస్టల్స్‌కు సొంత భవనాలు నిర్మించి హాస్టల్, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, బి.ఆర్.అంబేద్కర్ గురుకుల, జూనియర్ కాలేజీలో సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ సంఘర్షణ సైకిల్ యాత్ర ఏడో రోజు గురువారం రెడ్డిగూడెం మండలానికి చేరుకుంది. మద్దులపర్వ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలో నాయకులు విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం రెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రంగాపురం గ్రామంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, డాక్టర్ బి.ఆర్ అంబేత్కర్ గురుకుల బాలికల విద్యాలయాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్వరరావు, అధ్యక్షుడు జి.గోపినాయక్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ సంఘర్షణ సైకిల్ యాత్రలో భాగంగా జిల్లాలో ఏడు నియోజకవర్గాల్లోని పది రోజులు పాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కళాశాలలు, హాస్టల్లో సమస్యలు తెలుసుకుని ప్రభుత్వం దష్టికి తీసుకెళ్తామని అన్నారు. ప్రధానంగా మెస్ ఛార్జీలు పెంచాలని, పెండింగ్లో ఉన్న కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయాలని, మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయాలనీ, ప్రభుత్వ డిగ్రీ బి.ఆర్ అంబేత్కర్ గురుకుల పాఠశాలలో, జూనియర్ కళాశాలలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మండలంలో గ్రామాలకు వెళ్లే బడి బస్సుల సంఖ్య పెంచాలని, విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని కోరారు. పీజీలో తీసుకొచ్చిన జీవో నెంబర్ 77ను రద్దు చేసి, విద్యా దీవెన అమలు చేయాలని, ప్రభుత్వ స్కూల్, జూనియర్, డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని, పెండింగ్లో ఉన్న అమ్మఒడి, వసతి, విద్యా దీవెన బకాయిలు విడుదల చేయాలని, అమ్మాయిల హాస్టల్‌లో శానిటరీ నాప్కిన్స్ ఉచితంగా ఇవ్వాలని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తేవాలని తదితర డిమాండ్లతో ఈ సైకిల్ యాత్ర చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సోమేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎం.కుమార్ నాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కే.మన్మథ, టి.కుమారస్వామి, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు బి.మాధవ్, విసన్నపేట మండలం నాయకులు ఎం.సునీల్, వై.కార్తిక్, టి.విజయ్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-వన్‌టౌన్:** సంఘర్షణ యాత్ర గురువారం కబేళాలోని ఉర్దూ జూనియర్ కళాశాల, ఉప్పలపాటి రామచంద్రరాజు మున్సిపల్ పాఠశాలల వద్దకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో నాయకులు హేమచంద్ పాల్గొన్నారు.

రెడ్డిగూడెంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

బిఎల్‌ఓలు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : బూత్ లెవెల్ అధికారుల్లో ఎవరైతే పనిలో నిర్లక్ష్యం వహిస్తారో వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు బూత్ లెవల్ ఆఫీసర్లను హెచ్చరించారు. గురువారం స్థానిక జీ కన్వెన్షన్ హాల్లో 75 - మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ ఓటర్ల జాబితా గురించి బూత్ లెవెల్ అధికారులు, సూపర్వైజర్స్ తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల విధులు ఉద్యోగ జీవితంలో అన్నిటికన్నా ముఖ్య ప్రాధాన్యత గల పని అని, అది సంవత్సరంలో ఒకసారి మాత్రమే చేసే పని అని గమనించాలన్నారు. బూత్ లెవెల్ అధికారులు ఎలక్ట్రోరల్ జాబితాని అప్డేట్ చేయాలని, డెలిషన్, అడిషన్, షిఫ్టింగ్ చేయడం అనేది సాధారణ విషయమని కలెక్టర్ అన్నారు ఈనెల 15వ తేదీతో పోర్టల్ నిలిచిపోనుందని, జిల్లాలో జరుగుతున్న ఫోటో ఓటర్ల జాబితాల ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం వేగవంతంగా జరగాలన్నారు. కొత్త ఓటర్ల నమోదుకు వచ్చిన ఫారం-6 వివరాలు ఫారం-8 లిస్టులో అప్లోడ్ చేయవలసి ఉంటుందన్నారు. 201 పోలింగ్ స్టేషన్ ఉన్న మచిలీపట్నం నియోజకవర్గంలో బి ఎల్ వో లు మందకోడిగా పనిచేస్తున్నారన్నారు. ఫారం-6 అధిక సంఖ్యలో వచ్చిన సందర్భాల్లో సమగ్ర పరిశీలన జరపాలన్నారు. ఓటరు షిఫ్టింగ్, డెత్, చిరునామా మార్పు, ఇతర మార్పు చేర్పులు, గానీ కొత్త ఓటరు నమోదును బి.ఎల్.ఓ లు సత్వరమే ఓటరు జాబితాలో అప్ డేట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని కేంద్ర ఎన్నికల సంఘం

మాట్లాడుతున్న కలెక్టర్ పి.రాజాబాబు

నేరుగా పర్యవేక్షిస్తున్నదన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ, డిప్యూటీ కలెక్టర్ నారాయణరెడ్డి, రిటర్నింగ్ అధికారి, మచిలీపట్నం డివిజన్ ఆర్డిఓ ఐ కిషోర్, ఏ ఈ .ఆర్.ఓ లు తాహిసిల్దార్ శ్రీవిద్య, ఆర్ ఐ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందిస్తున్న దృశ్యం

విద్యార్థుల్లో నైపుణ్యం వెలికితీయాలి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారి నైపుణ్యాలను పెంచవలసిన బాధ్యత అధ్యాపకులపై ఉందని ఏపీ ఫార్మసీ కౌన్సిల్ డాక్టర్ ఎం విలియం కారి అన్నారు. స్థానిక వి.వి. ఇనస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల, ఓపరెంట్ ఫార్మః ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం జాతీయ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా డాక్టర్ హెచ్ విలియం కారి ఇచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వారి విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి ఇలాంటి సెమినార్సు ఎంతో అవసరం ఉందని అన్నారు. కన్వీనర్ డాక్టర్ ఎలక్ష్మీరాజు మాట్లాడుతూ ఫార్మక రంగంలోని వినూత్న అవకాశాలు, నూతన ఆవిష్కరణలు మొదలైనవి ఇలాంటి సెమినార్లలో పాల్గొనడం ద్వారా తెలుసుకోవచ్చు అన్నారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. ఓపిఎఫ్ వారు ఉత్తమ ప్రశంస అవార్డును గుడ్లవల్లేరు అధ్యాపకులు డాక్టర్ టి ప్రశాంతి, బి సత్యశ్రీ, ఏ సాయి దాత్రిలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మణరావు, బాపట్ల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి ఎస్.కె మూర్తి, డాక్టర్ విక్రమ్, డాక్టర్ గోపాల్ నటేశన్, డాక్టర్ కరి రాజన్, అధ్యాపకులు ఆధ్యాత్మికత సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

ప్రజాశక్తి-గుడివాడ : రెండవ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బెజవాడ తులసీదర్ కుమారుడు బెజవాడ సంజయ్‌దీక్షిత్ 4వ పుట్టిన రోజు సందర్భంగా ఆర్కే వారియర్స్ ఆధ్వర్యంలో గురువారం పేదవారికి గుడివాడ ఎన్జీవోహెూం వద్ద భోజనం పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న సిఐ తులసీధర్ చేతుల మీదుగా భోజనం పంపిణి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాచర్ల రామకష్ణ(ఆర్.కె) మాట్లాడుతూ మాధవసేవే మానవసేవ అనే నినాదంతో పలు సేవా కార్యక్రమలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నూనె అయ్యప్ప, కిరణ్, చరణ్‌తేజ్, శివ, నాగసాయి, ఆర్కే వారియర్స్ పాల్గొన్నరు.

'జగనన్న ఆరోగ్య సురక్ష' పై అవగాహన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలను చైతన్యం పరచాలని ఎంపీడీవో దారపు శ్రీనివాస్ అధికారులకు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన "జగనన్న ఆరోగ్య సురక్షా" కార్యక్రమంపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "జగనన్నఆరోగ్య సురక్షా కార్యక్రమంపై ప్రతి గ్రామ పంచాయతీలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించ బడునని, గ్రామంలోని ప్రతి పౌరున్ని ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకొని ఆరోగ్య విషయం లో ప్రజల్ని చైతన్య పరసాలన్నారు. సెప్టెంబర్ 30 నుండి అక్టోబర్19.వరకు విలేజ్ హెల్త్ సెంటర్లలో "జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన్, ఇవోపిఆర్‌డి వి. దిలీప్ కుమార్, డిప్యూటి తహశీల్దారు కనకదుర్గ, పంచాయతీ కార్యదర్శి సి.హెచ్ ఉమా మహేశ్వర రావు, కౌతవరం గుడ్లవల్లేరు పి.హెచ్.సి. డాక్టర్స్ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : జోగి

ప్రజాశక్తి-గూడూరు : సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తోందని రాష్ట్ర గహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు. గురువారం ఆయన పెడన నియోజకవర్గంలోని గూడూరు మండలం కంకటావ గ్రామ సచివాలయ పరిధిలోని కంకటావ గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా చేకూరుస్తున్న లబ్దిని ఇంటింటికి తిరిగి గ్రామస్తులకు వివరించి చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి కుల మత ప్రాంత పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలను అందిస్తున్నారన్నారు. అనంతరం రూ.61. 80 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించారు. గూడూరు మండలం కంకటావ గ్రామంలో రూ.40 లక్షల వ్యయంతో గ్రామ సచివా

గ్రామ సచివాలయం ప్రారంభిస్తున్న మంత్రి

లయం, అదేవిధంగా రూ.21.80 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఎంపిపి సంగా మధుసూదనరావు, గూడూరు జెడ్పిటీసి వేముల సురేష్ రంగబాబు, గూడూరు ఎంపిడిఓ డి సుబ్బారావు, పార్టీ నాయకులు తలుపుల వెంకట కష్ణారావు, బొర్రా దుర్గారావు పాల్గొన్నారు.

మంగళాపురంలో 'గడపగడపకూ మన ప్రభుత్వం'

కరపత్రాలు అందిస్తున్న ఎంఎల్ఎ రమేష్‌బాబు

ప్రజాశక్తి-చల్లపల్లి : మండల పరిధిలోని మంగళా పురంలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్నిఅవనిగడ్డ నియోజకవర్గ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు గురువారం నిర్వహించారు. ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలను వివరించారు. ప్రజలనుండి వస్తున్న ప్రజాసమస్యలపై స్పందిందించారు. సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అంతర్గత రోడ్ల అధ్వానంగా ఉన్నాయని బాగు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ డొక్కు నాగేశ్వ రావు, ఎంపీడీవో చిన రాట్నాలు, తాసిల్దార్ కే గోపాల కష్ణ, పంచాయతీరాజ్ కె శ్రీనివాస్, గహనిర్మాణశాఖ ఎఇ మట్టా అరుణకుమారి, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

ప్రజాశక్తి- పెదపారుపూడి : అగ్ని ప్రమాదాలపై అవగాహన వారోత్సవాలు అగ్నిమాపక శాఖ జిల్లా సహాయ అధికారి జే. ఆంజనేయులు ఆధ్వర్యంలో గురువారం పెదపారుపూడి, భూషణ గూళ్ళ సచివా లయాల పరిధిలోని గ్రామీణ ప్రజలకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లీడింగ్ ఫైర్ మాన్ బి. శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అగ్ని ప్రమాదాలను అరికట్టటానికి ప్రతి ఒక్కరు సాధారణ జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అందుకు ఇంటిని పరిశుభ్రంగా ఉంచాలని, చిన్నపిల్లలను అగ్గిపెట్టెలు తదితర అగ్ని వస్తువులకు దూరంగా ఉంచాలని, ప్రమాదవశాత్తు మంటలు వ్యాపిస్తే నీరు నిల్వ చేసుకోవాలని, వంటగదిలో కింది పై భాగాలలో గాలి వెలుతురు ఉండాలని, పిల్లలను వంట గదిలలో రానివ్వకూడదని, సిలిండర్ మార్చినప్పుడల్లా రబ్బర్ ట్యూబును పరీక్షించుకోవాలన్నారు.

26న ధర్నా జయప్రదం చేయాలి : కెవిపిఎస్

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : దళిత హక్కుల రక్షణ యాత్ర రాష్ట్ర వ్యాప్త ఉద్యమంలో భాగంగా మండల కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం కమిటీల ఆధ్వర్యంలో గుడ్లవల్లేరు గ్రామంలోని వివిధ వార్డుల్లో దళిత చారటర్ ఆఫ్ డిమాండ్స్‌పై ప్రచారాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ మండల అద్యక్ష కార్యదర్శులు మేకల ఏసురత్నం,మేకల అనిల్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బి.వి.శ్రీనివా సరావులు గుడ్లవల్లేరు లోని చంద్రన్న కాలనీ,నెహ్రూ నగర్,లంక మలపల్లి తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత దళితులను అణచివేస్తుందన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా దళితుల అభివృద్ధి పట్టించుకోవడంలేదని, కనీసం శ్మశానానికి స్థలాలను కూడా కేటాయించడం లేదని అన్నారు. నెహ్రూ నగర్ ఇందిరా కాలనీ ,ఎన్ టిఆర్ కాలనీ లో ఉన్న పాఠశాలను మూసివేసి మరో దూర ప్రాంతం లో ఉన్న పాఠశాల కు విలీనం చెయ్యటం అన్యాయమని అన్నారు. వెంటనే మూసివేసిన పాఠశాలను తిరిగి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రవేటు రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని, ఎస్.సి, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలని,అసైన్డ్ చట్ట సవరణ ఉపసంహరించాలని, పేద దళితులందరికి కోనేరు రంగరరావు సిపార్సుల ప్రకారం ఎకరం భూమి పంచాలని కోరుతూ 26వ తేదీ విజయవాడలో ధర్నా చౌక్ లో జరిగే భారీ ధర్నాను జయప్రదం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్లంబర్ యూనియన్ అధ్యక్షులు బొగ్గవరపు తిరుపతయ్య, ఆర్టీసీ నాయకులు నందం రమేష్, దళిత నాయకులు పిల్ల బాలాజీ, కే కిరణ్, జంగం జయరాజు, యావర్ల సీతమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

బిసి భవన్ ఏర్పాటుకు వినతి

కృష్ణాప్రతినిధి : కృష్ణా జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు శేకుబోయిన సుబ్రమణ్యం అధ్వర్యంలో గురువారం మాజీ మంత్రి, బందరు శాసన సభ్యులు పేర్ని వెంకటరామయ్యకు (నాని) బీసీ భవన్ ఏర్పాటు కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ స్థానికంగా బీసీలు శుభకార్యాలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు బీసీ భవన్ ఏర్పాటు చేయాలని కోరామన్నారు.బీసీ భవన్ ఏర్పాటు దిశగా కషి చేస్తామని ఎంఎల్ఎ భరోసా ఇచ్చినట్లుగా ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం తెలిపారు. జోగి శివ, చేబోయిన కోటేశ్వరరావు, పామర్తి బాల, ధనికొండ చిన్ని, ఎం. పవన్ తదితరులు పాల్గొన్నారు.

పేర్ని నానికి వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

ప్రజాశక్తి-ఉయ్యూరు : పర్యావరణ పరిరక్షణ భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు నడకుదురు సర్పంచ్ గొరిపర్తి సురేష్ బాబు తెలిపారు. గురువారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పాత నడకుదురు ప్రధాన రహదారి వెంబడి 200 మొక్కలు నాటే కార్యక్రమాన్ని సర్పంచ్ సురేష్ బాబు ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ ఈ వర్షాకాలంలో తమ ఇళ్ళ ముందు మొక్కలు నాటి పెంచాలని, తద్వారా పర్యావరణాన్ని కాపాడాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ ఇందిరా, కార్యదర్శి ఆకుల సాంబశివరావు, వాలంటీర్లు పాల్గొన్నారు.

తిరువూరు డిగ్రీ కాలేజీలో హిందీ దినోత్సవం

ప్రజాశక్తి - తిరువూరు : భాష భావాలను వ్యక్తం చేయడానికి జీవ పరిణామ క్రమంలో మానవాళికి మాత్రమే దక్కిన వరమని తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. సుశీలరావు పేర్కొన్నారు. పుట్టిన శిశువుకు అది సహజ సిద్ధంగా వస్తుందని, దానికి మెరుగులు దిద్దుకుంటూ ఇతర భాషలు కూడా నేర్చుకుంటూ సంస్కారవతంగా వాటిని వాడుతూ వస్తామని ఆయన వివరించారు. గుర్తింపు, గౌరవం పొందాలంటే మంచి భాష వినియోగించాలని ఆయన సూచించారు .మహిళా అధ్యాపకులు డాక్టర్ సునీత రాణి, కె .ఆదిలక్ష్మి, దీప మాట్లాడుతూ పాలనా భాషగా వివిధ ప్రాంతవాసులు మధ్య అనుబంధాలను పెంపొందించే భాషగా హిందీ ప్రాధాన్యాన్ని సంతరించుకుందని, దీన్ని నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ సయ్యద్ అబుబకర్ మాట్లాడుతూ వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా భాషలపై పట్టు సాధించవచ్చు అని, పట్టుదల ఉంటే రోజుకొక హిందీ శబ్దం చొప్పున నేర్చుకోవడం సాధ్యమేనని పేర్కొన్నారు. అనంతరం హిందీ అధ్యాపకులు రఘురాం ప్రసాద్ పాలనా భాష హిందీ ఆవిర్భావం, హిందీ దినోత్సవం జరుపుకోవడానికి కారణాలు, సకాలంలో తప్పనిసరిగా హిందీ నేర్చుకోవాల్సిన అవసరం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, అధ్యాపకేతల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. సుశీలరావు

నిరసనలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏ.వి.నాగేశ్వరరావు, యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వివిఎల్ నరసింహులు

రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల పట్ల నిర్లక్ష్యం వీడాలి

సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరరావు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ రైల్వేస్టేషన్లో పారిశుధ్యం, వాటర్ ఫిల్లింగ్ పనుల్లో గత 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను రక్షక్, పద్మావతి కాంట్రాక్ట్ సంస్థలు తొలగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏ.వి.నాగేశ్వరరావు అన్నారు. పనుల నుండి తొలగించిన కాంట్రాక్ట్ కార్మికుల ఆందోళన 60వ రోజుకు చేరిన సందర్భంగా గురువారం రైల్వే డిఆర్ఎం కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఎవి.నాగేశ్వరరావు, రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కార్యదర్శి వివిఎల్ నరసింహులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులను అకారణంగా, చట్ట వ్యతిరేకంగా కాంట్రాక్టర్లు పనుల నుండి నిలుపుదల చేస్తే ప్రిన్సిపల్ ఎంప్లాయర్‌గా పనులు కల్పించాల్సిన బాధ్యత రైల్వే అధికారులదేనన్నారు. కార్మికుల తొలగింపు కాంట్రాక్టర్ ఇష్టమని కొన్నాళ్లుగా రైల్వే అధికారులు చెప్పుకొచ్చారని, కానీ కార్మికుల పోరాటంతో రైల్వే సెంట్రల్ బోర్డ్ నుండి రైల్వే అధికారులే తగినంత మంది కార్మికులను పనిలో నియమించుకునే అవకాశం కల్పిస్తూ జీవో వచ్చిందని, అయినా రైల్వే అధికారులు జీవోను అమలు చేయకుండా కాంట్రాక్టర్లకు పరోక్షంగా అనుకూలిస్తున్నారని విమర్శించారు. ఈనెల 15న సెంట్రల్ లేబర్ అధికారి సమక్షంలో తొలగించిన కార్మికుల సమస్యపై చర్చ జరుగుతుందని, అప్పుడైనా రైల్వే అధికారులు కొత్త జీవోను అనుసరించి కార్మికులను పనిలో నియమించే బాధ్యతను చేపట్టాలని సూచించారు. లేనిపక్షంలో పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా రెండు నెలలుగా పనులు కోల్పోయి, జీతాలు లేక కుటుంబ పోషణ కష్టంగా మారిన కాంట్రాక్ట్ కార్మికులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇ.వి.నారాయణ, చౌదరి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బుద్ధప్రసాద్‌కు 'గాడిచర్ల' అవార్డు ప్రదానం

(మొదటి పేజీ తరువాయి)

గాడిచర్లేనని పేర్కొన్నారు. గాడిచర్ల ఫౌండేషన్ అధ్యక్షులు కె.చంద్రశేఖర కల్కురా అధ్యక్షోపన్యాసం చేస్తూ బిపిన్ చంద్రపాల్ ఉపన్యాసాల ద్వారా ఉత్తేజం పొందిన గాడిచర్ల జాతీయ ఉద్యమంలోకి ప్రవేశించారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎంఏ డిగ్రీ పొందిన రెండో వ్యక్తి అన్నారు. వ్యవసాయ రంగంలో నిరక్షరాస్యులకు ఆనాడే శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారని పేర్కొన్నారు. ఫౌండేషన్ కార్యదర్శి రావి శారద మాట్లాడుతూ గాడిచర్ల జీవిత విశేషాలను వివరించారు. తొలుత కష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి జ్ఞాన మణి సభాపరిచయం చేయగా, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మండలి బుద్ధప్రసాద్‌కు గవర్నర్ అవార్డును బహూకరించారు. ఈ సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను, అతిథులను వర్సిటీ ఉపకులపతి ఆచార్య జి.జ్ఞాన మణి, రిజిస్ట్రార్ డా.బ్రహ్మాచారి దుస్సాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ పి రాజాబాబు, ఎస్పీ ప్రశాంతి, వర్సిటీ రిజిస్ట్రార్ డా.బ్రహ్మాచారి, రెక్టర్ ఆచార్య సూర్య చంద్ర రావు, జిల్లా అధికారులు, గాడిచర్ల ఫౌండేషన్ సభ్యులు, విశ్వవిద్యాలయ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నత్తనడకన అంగన్‌వాడీల నిర్మాణం

రెండో దశలో 83 కొత్త భవనాలకు నిర్ణయం

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

నాడు నేడు కింద అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణాల పనులు నత్తనడకన సాగుతున్నాయి. వాటిని త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తేవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఇప్పటి వరకు ఒక్క సెంటర్‌ను కూడా పూర్తి చేయకపోవడం గమనార్హం. ఎన్టీఆర్ జిల్లాలో మొత్తం 1475 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటిల్లో 581 సెంటర్లు ప్రభుత్వ భవనాలలో కొనసాగుతున్నాయి. మరో 113 కేంద్రాలు కమ్యునిటీ హాళ్లు, పాఠశాలల భవనాలలో నడుస్తున్నాయి. తక్కిన 781 సెంటర్లు అద్దె భవనాలలో నడిపిస్తున్నారు. అన్ని కేంద్రాలలో కలిసి 90వేల మందికిపైగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టిక ఆహారం అందిస్తున్నారు. వీరిలో 9683 మంది గర్భిణీలు, 10137 మంది బాలింతలు ఉన్నారు. ఏడు మాసాల నుంచి 3ఏళ్ల లోపు చిన్నారులు 49880 మంది ఉన్నారు. 3ఏళ్ల నుంచి 6 సంవత్సరాలలోపు పిల్లలు 20554 మంది ఉన్నారు. అయితే నాడు నేడు తొలి దశ కింద కేంద్రాల ఆధునీకరణ, కొత్త భవనాల నిర్మాణాల ప్రతిపాదనలు ఉన్నప్పటికీ అమలు కాలేదు. నాడు నేడు రెండో దశ కింద అమలు చేయాలని నిర్ణయించారు. జిల్లా వ్యాప్తంగా 83 కొత్త శాటిలైట్ ఫౌండేషన్ స్కూల్స్ పేరుతో కొత్త అంగన్ వాడీ కేంద్రాల నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయించారు. ఆమేరకు వర్కులకు గ్రీన్ సిగ్నల్ కూడా లభించింది. ఏకొండూరు మండలంలో5, చందర్లపాడులో 6, జికొండూరులో 3, గంపలగూడెంలో 4, ఇబ్రహీంపట్నంలో 2, జగ్గయ్యపేటలో 9, కంచికచర్లలో 12, మైలవరంలో 3, నందిగామలో 3, పెనుగంజిప్రోలులో 8, రెడ్డిగూడెంలో 13, వత్సవాయిలో 6, వీరుల్లపాడులో 1, విజయవాడ రూరల్‌లో 2, విస్సన్నపేటలో 6 చొప్పున నూతన భవన నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయించారు. ఆ మేరకు పనులకు సంబంధించిన అనుమతులు కూడా మంజూరు చేశారు. మే నుంచి వర్కులకు సన్నాహాలు చేశారు. ఆ మేరకు అన్ని చోట్ల పనులు మొదలు పెట్టారు. అయితే ఇప్పటి వరకు ఒక నిర్మాణం కూడా పూర్తి చేయలేదు. ఇబ్రహీంపట్నంలోని ఒక నిర్మాణానికి సంబంధించిన పనులు మాత్రమే తుది దశకు చేరుకున్నాయి. తక్కిన స్కూళ్ల నిర్మాణాల పనులు వివిధ దశల్లో ఉన్నాయి. 43 నిర్మాణాలకు సంబంధించిన పనులు రూఫ్ లెవల్ వరకు చేరుకోగా మరో 28 భవనాల నిర్మాణాలకు పైకప్పు వేయడం వరకు చేపట్టారు. మరో 11 పాఠశాలలకు పునాది వరకు పనులు చేపట్టారు. ఏకొండూరులో 3, వత్సవాయిలో 1, విజయవాడ రూరల్‌లో 1, విస్సన్నపేటలో 1 కలిపి 6 కొత్త భవనాల పనులు గత వారంలో మొదలు పెట్టినట్లు అధికారులు చెబుతున్నారు.

మహారాజశ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, తిరువూరు వారి కోర్టులో
E.A.No. 6/2023 in E.P. No.17/2015 in O.S. No. 23/2012

Between:
యాంద్రాతి రాము .... పిటిషనర్/ అక్షన్ పాటదారు
మరియు
1. కొండూరు భానుమతి - డిక్రీ హోల్డర్ (DHr)
2. చీరాల మణికుమార్ - 1వ జడ్జిమెంట్ డెబ్టార్(JDr)
3. చీరాల కల్పన - 2వ జడ్జిమెంట్ డెబ్టార్ (JDr)
To
చీరాల కల్పన W/o మణికుమార్, వయస్సు 32, డోర్ నెం.124/1, నియర్ సెంట్ అన్స్ స్కూల్, మధిర రోడ్డు, తిరువూరు(పోస్ట్)(మండలం), ఎన్టీఆర్ జిల్లా, ... రెస్పాండెంట్లు

పై నంబరు ఎగ్జిక్యూషన్ పిటీషన్ లో 2వ జడ్జిమెంట్ డెబ్టార్ (JDr) అయిన చీరాల కల్పనకు శ్రీకోర్టు వారు సీపీసీ ఆర్డరు 21, రూల్ 95 ప్రకారం వేలం నోటీసులు పంపియున్ననూ జడ్జిమెంట్ డెబ్టార్ (JDr) కు అంది యుండలేదు. కావున శ్రీ కోర్టు వారు 2వ జేడిఆర్ కు నోటీసులు పత్రికా ప్రకటన ద్వారా అమలు జరుగుటకు ఉత్తర్వులు దయచేసినారు. పై నంబరు E.P లో సీపీసీ ఆర్డరు 21, రూల్ 95 ప్రకారం నోటీసుపై కోర్టులో 2వ జడ్జిమెంట్ డెబ్టార్ (JDr) హాజరు అగుటకు వాయిదా ది 04-10-2023 తేదీ అయియున్నది. కావున ఆరోజున 2వ జడ్జిమెంట్ డెబ్టార్ (JDr) వ్యక్తిగతంగా కానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై ఏమైనా ఆక్షేపణలు వున్నచో తెలి యపరుచుకొనగలరు. లేనియెడల ఎగ్జిక్యూషన్ పిటీషన్ ను పరోక్షంగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజవరపు శ్రీనివాసరావు, బి.కామ్, బిఎల్
పిటిషనర్ న్యాయవాది,
తిరువూరు **తిరువూరు, ఎన్టీఆర్ జిల్లా.**
తేదీ.06-08-2023. సెల్ నెం: **9440438338**

పేరు మార్పు

నేను షేక్ బాకర్ తండ్రి : షేక్ మసుద్, డోర్ నెం. 75-5-56, ప్రెసిడెంట్ స్ట్రీట్, భవానీపురం, ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ. భవిష్యత్తులో ఇంటి డాక్యుమెంట్స్, పాస్‌పోర్టు తదితర అవసరముల దృష్ట్యా పేర్లు మార్పు లీగల్‌గా చేసుకొనుట జరిగినది. నేటి నుండి నా కొత్తపేరును **షేక్ బాఖర్** గానూ నా తండ్రి పేరును **షేక్ మసూద్** గానూ మార్పు చేయటం జరిగినది. నేటి నా పేరు **"షేక్ బాఖర్ తండ్రి : షేక్ మసూద్** గానూ పిలువబడును.

IN THE COURT OF THE PRINICIPAL SENIOR CIVIL JUDGE, AT VIJAYAWADA
S.O.P. No. 29/2023

Between :
1. యానం ప్రవల్లిక
2. యానం ప్రణవిక
(సెకండ్ పిటిషనర్ మైనర్ అయినందున ఆమె తరఫున ఆమె అక్క అయిన ఫస్ట్ పిటీషనర్ రిప్రజెంటేషన్ చేయునది) ..... పిటీషనర్స్
అండ్
ఎపిఎస్ఆర్‌టిసి, రిప్ బై ఇట్స్ రీజనల్ మేనేజర్, విజయవాడ.

పై నెంబరు దావాలో పిటీషనర్స్ అయిన యానం ప్రవల్లిక, ప్రణవిక తల్లిదండ్రులు అయిన యానం సుజాత, యానం నాగరాజు మరణించినందున, ఈ పిటీషనర్స్ తల్లియగు యానం సుజాతకు సంబంధించిన ఎపిఎస్ఆర్‌టిసి బస్‌లు తాలూకా డిపాజిట్ అమౌంట్ ఉన్నందున వాటి కొరకు దావా దాఖలు చేసియున్నారు. పై తెలిపిన దావాలో తదుపరి వాయిదా ది. 22-9-2023గా ఉన్నది. దీనిపై ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరములు ఉన్నచో పై తెలిపిన కోర్టుముందు ది. 22-9-2023న ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, లేదా ప్లీడరుగారి ద్వారా గానీ హాజరు కాగలరు. లేనిచో పరోక్షంగా తీర్మానించగలరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది: 22-9-2023
ఉదయం 10-30 గం.లకు
విజయవాడ
ది.14-9-2023 **బి.రమేష్‌బాబు,**
అడ్వకేట్, పిటీషనర్ తరఫు న్యాయవాది,
32-27-2, గులామొహిద్దీన్‌వీధి, మారుతీనగర్,
విజయవాడ-4. సెల్ : 93900 99992

IN THE COURT OF THE V ADDL. JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA
O.S.No.1459/2022

బిట్వీన్:
గుండు శంకరరావు ... వాది
మరియు
సంకాబత్తుల కోటేశ్వరరావు ... ప్రతివాది
టు,
ప్రతివాది: సంకాబత్తుల కోటేశ్వరరావు, తండ్రి. వెంకటేశ్వరరావు, హిందువు, 38 సం.లు, ప్రొప్రయిటర్ మెస్సర్స్ శ్రీలక్ష్మి దుర్గా జనరల్స్ & స్వీట్స్, షాప్ నెం. 130, న్యూ కాళేశ్వరరావు మార్కెట్, విజయవాడ-1.
పై నెంబరు దావాలోని ప్రతివాది అయిన మీపై ప్రోమీసరీ నోటు బాకీ వసూలు నిమిత్తమై దావా దాఖలు చేసియున్నారు. కావున మీ యొక్క హాజరు నిమిత్తము ది.25-09-2023న ఉదయం గం.10.30 ని.లకు వాయిదా అయివున్నది. కావున మీరు స్వయము గా గానీ, న్యాయవాది ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు ఉన్న తెలుపుకోవలెను. లేనియెడల పై దావా మీకు పరోక్షముగా తీర్మానింపబడును.

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///
కందుల శ్రీనివాసరావు
వాయిదా తేది: వాది తరపున న్యాయవాది
ది.25-09-2023 గవర్నర్‌పేట, విజయవాడ-2

ప్రకటన
మహారాజశ్రీ మొదటి అదనపు జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు, విజయవాడ
ఓ.యస్.నెం. 885/2020

బిట్వీన్ :
పలతోటి మిరియరాజు ....వాది
మరియు
దుక్కా అప్పలరాజు, ... ప్రతివాది
ప్రతివాది అడ్రస్సు :
దుక్కా అప్పలరాజు, తండ్రి : శ్రీరాములు, డోర్ నెం. 24-26-4, దుర్గాపురం, విజయవాడ- 520003.
పై నెంబరు దావాలో ప్రతివాది హాజరు నిమిత్తం ది. 29-9-2023న వాయిదా వున్నది. మీకు ఏమైనా ఆక్షేపణలు అభ్యంతరములు వున్న యెడల ఆ రోజు ఉదయం 10-30 గం.లకు పై తెలిపిన కోర్టువారి యెదుట స్వయంగా గానీ, మీ లాయరుగారి ద్వారా గానీ హాజరై మీ అభ్యంతరములు, ఆక్షేపణలు తెలియపరచవలెను. లేనియెడల ఈ దావాను మీ పరోక్షంగా తీర్మానించబడును.

(బై కోర్టు ఆర్డరు)
వాయిదాతేది: 29-9-2023
చొక్కర దుర్గాప్రసాదరావు,
న్యాయవాది,
డోర్ నెం. 6-10-19,
పిళ్లా కనకయ్యవీధి, కొత్తపేట,
విజయవాడ **విజయవాడ - 520001.**
ది.13-9-2023 **సెల్ : 9347369307**

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE : KADAPA
O.S.No. 629/2022

Palempalle Siva Reddy, Son of Raghavendra Reddy, Hindu, aged about 42 years, Resident of D.No.5/65, Naraharipuram Village, Vedururu Post, Chapadu Mandal, Kadapa District-516355.
...Plaintiff
Vs
1) The Managing Director, Agri Gold Towers, A.V.S.N. Rao @ Kumar, Plot No.6, Door No.40-6-3, Old Revenue Colony, Nimmagadda, Somasa nkaravari Street,M.G..Road, Vijayawada-520010.
2) D.Suresh Kumar Reddy, Son of Chandrasekhar Reddy, Director, Agri Gold Group, Flat No.508, Vijaya Durga Apartments, Vijayadurga Colony, Kadapa, YSR Kadapa District.
...Defendants

NOTICE TO DEFENDANTS 1&2

ఇందుమూలముగా ప్రతివాదులు అయిన మీకు పై దావాలో తెలిపిన వాది తెలియజేయడం ఏమనగా మీమీద పైదావాను దాఖలు చేసియున్నారు. సదరు దావా మీ నోటీసుకు గానూ 26.09.2023వ తేదీన వాయిదా వున్నది. కావున మీరు 26.09.2023వ తేదీన ఉదయం 10.30 గంటలకు పైన తెలిపిన కోర్టు నందు స్వయముగా గానీ లేక వకీలు ద్వారా గానీ హాజరై ఎటువంటి ఆక్షేపణలు వున్నయెడల తెలుపుకొనవలెను. లేనిచో రాజశ్రీ కోర్టువారు మీపై పరోక్షముగా తీర్మాణించబడును.

//By Order of the Court//
S.NAGI REDDY
Advocate for Plaintiff,
Kadapa City. Cell:9440941948.

IN THE COURT OF II ADDL . SENIOR CIVIL JUDGE, AT VIJAYAWADA
I.P No: 58 / 2022

Between :-
1) అన్నవరపు నాగేశ్వరరావు
2) అన్నవరపు శివపార్వతి .....పిటీషనర్స్
మరియు
వై పద్మావతి మరియు ఇతరులు....రెస్పాండెంట్స్
1. జెట్టి కవిత, భర్త రాఘరాం,వయస్సు 35సం॥, నివాసం: డోర్ నెం: 15-2, రామమందిరం సెంటరు, కుమ్మరి వీధి, విద్యాధరపురం, విజయవాడ.-12 ...... 2వ రెస్పాండెంట్
2. రాజవరపు సునిత, భర్త వెంకటేశ్వరరావు, నివాసం: డోరు నెం:1-3/19-8, రామమందిరం, కుమ్మరి వీధి, విద్యాధరపురం, విజయవాడ.-12 ....6వ రెస్పాండెంట్
3. అప్పారావు, హిందు, వయస్సు 50సం॥, నివాసం: డోరు నెం:1-3-19/19, రామమందిరం,కుమ్మరి వీధి, విద్యాధరపురం, విజయవాడ.-12 ....10వ రెస్పాండెంట్
పై నెంబరు దివాలా పిటీషన్‌ను, పిటీషనర్స్ పై కోర్టులో ఫైల్ చేయగా దానిలో రెస్పాండెంట్స్ అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనకుండా త్రిప్పి పంపిన కారణంగా 3వ, 6వ, మరియు 10వ రెస్పాండెంట్స్ అయిన మీ హజరు నిమిత్తం శ్రీ కోర్టువారు ది.20-09-2023న వాయిదా వేసినారు. సదరు తేదిన ఉదయం గం॥ 10.30ని॥లకు 3వ, 6వ,మరియు 10వ రెస్పాండెంట్స్ పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ, మీ తరుపున న్యాయవాది ద్వారా గాని హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను.లేనియెడల మీ పరోక్షంగా తీర్మానం చేయగలరని తెలియజేయడమైనది.
(శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 20-09-2023
ఇట్లు:-కె.ప్రసాద్ బాబు, పి.రవికుమార్,
పిటీషనర్ తరపు న్యాయవాదులు,
యూనియన్ బ్యాంకు ప్రక్కన, గుణదల, విజయవాడ-4.
Vijayawada,
Date:10-09-2023.

IN THE COURT OF II ADDL . SENIOR CIVIL JUDGE, AT VIJAYAWADA
I.A No: 402 / 2022
In O.S No: 58/2022

Between :-
1) అన్నవరపు నాగేశ్వరరావు
2) అన్నవరపు శివపార్వతి .....పిటీషనర్స్ / పిటీషనర్స్
మరియు
వై పద్మావతి మరియు ఇతరులు.
...రెస్పాండెంట్స్ / రెస్పాండెంట్స్
1. జెట్టి కవిత, భర్త రాఘరాం,వయస్సు 35సం॥, నివాసం: డోర్ నెం: 15-2, రామమందిరం సెంటరు, కుమ్మరి వీధి, విద్యాధరపురం, విజయవాడ.-12 ...... 2వ రెస్పాండెంట్
2. రాజవరపు సునిత, భర్త వెంకటేశ్వరరావు, నివాసం: డోరు నెం:1-3/19-8, రామమందిరం,కుమ్మరి వీధి, విద్యాధరపురం, విజయవాడ.-12 ....6వ రెస్పాండెంట్
3. అప్పారావు, హిందు, వయస్సు 50సం॥, నివాసం: డోరు నెం:1-3-19/19, రామమందిరం,కుమ్మరి వీధి, విద్యాధరపురం, విజయవాడ.-12 ....10వ రెస్పాండెంట్
పై నెంబరు ఐ.ఎ నందు పిటీషనర్స్ కోర్టుకు హజరు నిమ్మితం రెస్పాండెంట్స్ అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనకుండా త్రిప్పి పంపిన కారణంగా 3వ, 6వ, మరియు 10వ రెస్పాండెంట్స్ అయిన మీ హజరు నిమిత్తం శ్రీ కోర్టువారు ది.20-09-2023న వాయిదా వేసినారు. సదరు తేదిన ఉదయం గం॥ 10.30ని॥లకు 3వ, 6వ,మరియు 10వ రెస్పాండెంట్స్ పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ, మీ తరుపున న్యాయవాది ద్వారా గాని హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను.లేనియెడల పిటీషన్ మీ పరోక్షంగా తీర్మానం చేయగలరని తెలియజేయడమైనది.
(శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 20-09-2023
ఇట్లు:- కె.ప్రసాద్ బాబు, పి.రవికుమార్,
పిటీషనర్ తరపు న్యాయవాదులు,
యూనియన్ బ్యాంకు ప్రక్కన, గుణదల, విజయవాడ-4.
Vijayawada,
Date:10-09-2023.

కొనసాగుతున్న రిలే దీక్షలు

ప్రజాశక్తి-గుడివాడ : మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అధ్వర్యంలో గురువారం రిలే నిరహారదీక్షలు 2వ రోజు కోనసాగుతున్నాయి. స్థానిక టిడిపి కార్యాలయంలో పట్టణ టిడిపి నాయకులు రిలే నిరహారదీక్షలు చేస్తున్న వారికి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు పూలమాలలు వేసి దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ, రూరల్, నందివాడ మండల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, శాయన పుష్పావతి, కంచర్ల సుధాకర్, ముళ్ళపూడి రమేష్‌చౌదరి, యార్లగడ్డ సుధారాణి, గొర్ల శ్రీలక్ష్మి, దాసు శ్యాంప్రసాద్, వసంతవాడ దుర్గారావు, పొట్లూరి కష్ణారావు, మజ్జాడ నాగరాజు, దేవాది నాగేశ్వరరావు, రామదేను వేణు, వంగపండు ఆదినారాయణ, కోడూరు ప్రభు, యక్కలి మణిదీప్, పిచ్చెట్టి రాజేశ్వరరావు, బాలసాని భవాని కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే టిడిపి నాయకుడు వెనిగండ్ల రాము అధ్వర్యంలో గురువారం అయన స్వగృహాం వద్ద రిలే నిరహర దీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబ్జీ)తో కలసి వెనిగండ్ల రాము మాట్లాడుతూ అక్రమంగా తామ నాయకుడిపై లేని పోని కేసులు పెట్టిన జగన్‌కు ప్రజలు బుద్ధిచెబుతరన్నారు. ఈ దీక్షలో కైలే సుబ్బారావు, గడ్డం ప్రకాష్‌దాసు, బొంబాయి శ్రీను, అసిలేటి నిర్మల తదితరులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-ఉయ్యూరు :** ప్రజల్లో వైసీపీ వ్యతిరేకత టీడీపీ పట్ల ఆదరణ చూసి ఓర్వలేని జగన్మోహన్ రెడ్డి చంద్రబాబునాయుడును అక్రమ అరెస్టుతో రిమాండ్కు పంపారని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ ఆరోపించారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపుమేర ఉయ్యూరులో పార్టీ కార్యాలయంలో గురువారం చేపట్టిన రిలే నిరాహార దీక్షకు మద్దతుగా దీక్షాశిబిరానికి చేరుకుని సంఘీభావం ప్రకటించారు. పరిమిభాస్కర్. జ్యోతి, జంపాన నరసింహా రావు, అన్నమయ్య, తెలుగుయువత నాయకులు తదితరులు దీక్షలో పాల్గొన్నారు. మాజీ చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు దీక్షను ప్రారంభించారు. జయదేవ్, ఫణి, అజ్మతుల్లా, జంపన శ్రీనివవాస్ దీక్షలో ఉన్నవారికి మద్ధతు తెలిపారు. అలాగే చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు, రిమాండ్ను నిరసిస్తూ కాటూరు ఎంపీటీసీ సజ్జ అనూష, టీడీపీ సీనియర్ అభిమాని సజ్జా సత్య నారాయణ రెండురోజులుగా నిరసన దీక్ష చేస్తున్నారు. అలాగే చంద్రబాబునాయుడు విడుదల కావాలని కోరుతూ ఆకునూరు గ్రామ సర్పంచ్ గోలి వసంతకుమార్, టీడీపీ శ్రేణులు గురువారం స్థానిక శివాలయంలో పూజలు, అభిషేకం చేయించారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు వెలగపూడి వెంకటేశ్వరరావు, కాకాని వరప్రసాద్, వడ్ల మూడి త్రినాథ్, రవి, వి. తాతబ్బాయి, చందు, పోతిరెడ్డి, కిరణ్, ప్రసాద్ తదితరులు పూజలు చేసినవారిలో ఉన్నారు.

తిరుపతమ్మ ఆలయంలో పూజలు

ప్రజాశక్తి-గన్నవరం : చందబ్రాబు అరెస్టును నిరసిస్తూ గన్నవరం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జాస్తి శ్రీధర్ , గన్నవరం మాజీ సర్పంచ్ గూడపాటి తులసి మోహన్ సుజాత దంపతుల సారధ్యంలో స్థానిక శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి వారి ఆలయంలో పూజలు చేశారు. అలాగే గన్నవరం పట్టణానికి సంబంధించిన అన్ని వర్గాల చెందిన సుమారు 400 మంది మహిళలు 101 కొబ్బరికాయలు కొట్టి కార్యక్రమాలు జరిపారు. చంద్రబాబు నాయుడు త్వరగా క్షేమంగా ప్రజా జీవితంలోకి తిరిగి రావాలని ఆకాంక్షిస్తూ అమ్మవారికి 73 రకాల స్వీట్లు నైవేద్యంగా సమర్పించారు.**ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డ నియోజకవర్గం లో మాజీ ఉపసభాపతి మండలి వద్ద ప్రసాద్ నేతత్వంలో సాగుతున్న రిలే దీక్షలు రెండవ రోజులో భాగంగా ఎస్సీ సెల్ నేతలు దీక్షలో పాల్గొన్నారు. దీక్షా శిబిరాన్ని బందరు మాజీ పార్లమెంట్ సభ్యులు జిల్లా టిడిపి అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు సందర్శించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కొనకళ్ళ జగన్నాథరావు(బుల్లయ్య), పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకట్రాం, జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, రాష్ట్ర సాంస్కతిక శాఖ జనరల్ సెక్రెటరీ దిరిశం బాలకోటయ్య పాల్గొన్నారు **ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్:** చంద్రబాబును అరెస్ట్ చేసి జైలుకు తరలించారని మనోవేదనకు గురై బాపులపాడు మండలం బిళ్ళనపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు యెదురువాడ బసవరావు(85), గ్రామ టీడీపీ అధ్యక్షులు, యువ నాయకులు, యెదురువాడ కిరణ్(48) మృతిచెందారు. యెదురువాడ కిరణ్ పార్థివదేహానికి మాజీ ఎంపీ, కొనకళ్ల నారాయణ, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కొనకళ్ళ బుల్లయ్య టీడీపీ పార్టీ జెండా కప్పి, పూలమాల వేసి ఘన నివాళ్ళు అర్పించారు. అనంతరం, యెదురువాడ బసవరావు నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మతులు కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో యార్లగడ్డ సతీష్, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కల్యాణి, మల్లవల్లి గ్రామ అధ్యక్షులు, సీనియర్ నాయకులు యణమదల వెంకయ్యారావు, తెలుగు రైతు జిల్లా ఉపాధ్యక్షులు మొవ్వ వెంకటేశ్వరరావు ఉన్నారు.

గుడివాడలో...



ఉయ్యూరులో...

నూతన పింఛన్ల పంపిణీ

పెదపారుపూడిలో...

ప్రజాశక్తి పెదపారుపూడి : మండలంలోని భూషణగూళ్ళ గ్రామంలో కొత్త పింఛన్లను వైసిపి మండల ఎస్ సి విభాగం అధ్యక్షుడు దొండపాటి రాంబాబు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందించడమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, రాజారావు లబ్ధిదారులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** మండలంలోని మంటాడ సచివాలయం వద్ద నూతనంగా మంజూరైన పింఛన్లను పంపినీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నందమూరి వీరమ్మ, రెడ్డిగా కార్పొరేషన్ డైరెక్టర్ కంభం రాంబాబు, మంటాడ ఎంపీటీసీ మేరుగలక్ష్మి, అలివేలు మంగ దేవస్థానం సభ్యులు కోడిపోయిన కోటేశ్వరావు, సచివాలయ సిబ్బంది దారపు రమాదేవి పాల్గొన్నారు.

'కదలి రావే కనకదుర్గ' శతకం ఆవిష్కరణ

ప్రజాశక్తి-అవనిగడ్డ : సమకాలీన సమాజ స్థితిగతులను ఎత్తిచూపే వాడే నిజమైన కవి అని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. గాంధీ క్షేత్రంలో డాక్టర్ గుడిసే విష్ణు ప్రసాద్ రచించిన 'కదలి రావే కనకదుర్గ' శతకాన్ని ఆయన ఆవిష్కరించారు. మనమందరం ఎదుర్కొంటున్న సమస్యలను నిర్భయంగా ఎత్తిచూపుతూ సరళమైన భాషలో చక్కటి పద్యాలు విష్ణు ప్రసాద్ రాశారని అన్నారు. కాగా రచయిత డాక్టర్ జి వి పూర్ణచంద్ గ్రంథ పరిచయం చేశారు.డాక్టర్ పాలపర్తి శ్యామల అనంతపురం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రాం, వేమూరి వెంకట్రామయ్య, తుర్లపాటి రామ్మోహన్రావు, సింహాద్రి పద్మ, జల్లూరి రమాకుమారి పాల్గొన్నారు

విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ విభాగ అధిపతి ఏ వీర కుమారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ప్రిన్సిపల్ డాక్టర్ డి ఉమారాణి పాల్గొని విద్యార్థినులకు హిమోగ్లోబిన్ పరీక్షల ఆవశ్యకతను వివరించారు. అవనిగడ్డ వైద్య విభాగానికి చెందిన ఏఎన్ఎం ఆశా వర్కర్లు పాల్గొని విద్యార్థినిలు 100 మందికి ఈ పరీక్షలు నిర్వహించారు. అందులో ఐదు మంది విద్యార్థులు కు మాత్రమే హిమోగ్లోబిన్ తక్కువ శాతం ఉన్నవారు ఉన్నారన్నారు. వీరికి ఐరన్ మాత్రలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఆర్ అంకారావు, మహిళా అధ్యాపకులు డాక్టర్ డి రాజ్యలక్ష్మి, డాక్టర్ గీతావాణి విద్యార్థులు పాల్గొన్నారు.

చదువుతోపాటు ఆటల్లోనూ రాణించాలి

ప్రజాశక్తి-పమిడిముక్కల : విద్యార్థులు చదువుతోపాటు ఆటలలో కూడా రాణించి ప్రథమ స్థానంలో నిలవాలని పమిడిముక్కల మండల అభివద్ధి అధికారి సిహెచ్ విటల్ పాల్ అన్నారు. గురువారం మండలంలోని పమిడి ముక్కల ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో జరిగిన ఆటలలో కపిలేశ్వరం ఉన్నత పాఠశాల, ఆగినపర్రు, తాడంకి, మేడూరు, చోరగుడి ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. మండల స్థాయిలో గెలిచిన వారి జిల్లా స్థాయికి వెళ్తారు. పమిడిమక్కల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశవ నారాయణ, వ్యాయామ ఉపాధ్యాయులు నారాయణ, రవీంద్ర వరలక్ష్మి పాల్గొన్నారు.

పౌల్ట్రీ రంగ ప్రముఖులు పాలడుగు మృతి

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : హనుమాన్ జంక్షన్ ప్రాంత ప్రముఖులు పాలడుగు సత్య నారాయణ (74) (కొబ్బరితోట బాబు) గురువారం ఉదయం మరణించారు. ఆయన గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. పౌల్ట్రీ యజమానిగా పౌల్ట్రీ రంగంలో 25 సంవత్సరాల క్రితమే అదునాతన మార్పులు తీసుకువచ్చి తనకంటూ ప్రత్యేకతను సంతరించుకున్నారు. ఆయనకు భార్య ముగ్గురు కుమారులు ఉన్నారు. తన కొబ్బరితోటలో గురువారం అంత్యక్రియలు నిర్వహించారు.

వినతిపత్రం అందిస్తున్న రైతు సంఘం నాయకులు

రవాణా ఛార్జీలు ఇవ్వాలని వినతి

ప్రజాశక్తి-బంటుమిల్లి : సార్వధాన్యం తాలూకా రవాణా ఛార్జీలు 2021, 2022 ఇవ్వాలని కోరుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో బంటుమిల్లి తహసీల్దార్ ఎం.సత్యనారాయణకు గురువారం వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ రవాణా చార్జీలు ఇంతవరకు ఇవ్వలేదని, ఈ విషయమై గత నెల 21వ తేదీన వినతిపత్రం సమర్పించామన్నారు. కానీ నేటికి డబ్బులు ఇవ్వలేదన్నారు. రైతులకు వెంటనే రవాణా చార్జీలు ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు, మండల కార్యదర్శి అజయ్ ఘోష్, సి గంగాధరావ్, సుజ్ఞానం, జనార్దన్ రావు, వెంట్రుపాటి రాంబాబు, జి నారాయణరావు, గౌరిశెట్టి వీరబాబు, రమేష్, బాబురావు తదితర రైతులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు కె.స్రవంతి డిమాండ్ చేశారు. గురువారం మండలంలో మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశం స్థానిక మండల విద్యాధికారి కార్యాలయం ఆవరణంలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్రవంతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ కింద, గ్యాస్ ను వంట ఏజెన్సీలకు సరఫరా చేయాలన్నారు. అనంతరం తోట్లవల్లూరు మండలం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.నూతన అధ్యక్షులుగా గౌసియా బేగం, కార్యదర్శిగా అబ్దుల్ జుబేదాబేగం, ఉపాధ్యక్షులుగా సత్యవతి, సహాయ కార్యదర్శి కె వరదానమ్మ, ట్రెజరర్ గా కల్పనలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

విద్యార్థి దశ నుండే ఆరోగ్యంపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : విద్యార్థి దశ నుండి శారీరక పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతతో పాటు ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని, ఆహారపు అలవాట్లపై స్వీయ నియంత్రణ తప్పనిసరిగా పాటించాలని డాక్టర్ ప్రసాద్ సూచించారు. వీరవల్లి వాణీవిద్యానికేతన్ ఆధ్వర్యంలో మాక్సీజన్ ఐకేర్. విజిఆర్ డయాబెటిక్స్, దుహిత దంత వైద్యశాల, ఐకేర్ ఆప్టికల్స్ సహకారంతో ఉచిత వైద్యశిబిరం, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుత జీవనవిధానం లో సెల్ఫోన్, జీవనశైలి వల్ల చిన్నవయస్సులోనే కళ్లకు సంబంధించిన సమస్యలు, ఊబకాయంతో ఇతర ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, తల్లిదండ్రులు తప్పనిసరిగా పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పాఠశాల కరస్పాండెంట్ నందింగు రవి కుమార్ సూచించారు. ఈ వైద్యశిబిరం లో 435 మంది విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు కంటి, పంటి, డయాబెటిక్ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దంత వైద్య నిపుణురాలు డాక్టర్ లావణ్య, తదితర వైద్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కంచికచర్ల: గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత క్రమంలో నిధులు కేటాయిస్తున్నట్లు నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు అన్నారు. కంచికచర్ల మండలం పరిటాల గ్రామంలో మండల పరిషత్ రూ.23 లక్షలతో మరియు గ్రామ పరిధిలోని 2 సచివాలయాలకు కలిపి గడపగడపకు-మన ప్రభుత్వం నిధులు రూ.40 లక్షలు వెరసి మొత్తం రూ.63 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు గురువారం శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల పరిషత్ నిధులు రూ.23 లక్షలతో పరిటాల - గనిఆత్కూరు గ్రామాలకు డ్రైనేజీల నిర్మాణ పనులకు, గడపగడపకు మన ప్రభుత్వం నిధులు రూ.40 లక్షలతో పరిటాల గ్రామంలో పలు కల్వర్టుల నిర్మాణ పనులు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యద్దనపూడి ఆనందం జ్యోత్స్న, జడ్పీటీసీ వేల్పుల ప్రశాంతి, ఏఎంసీ మాజీ ఛైర్మన్ మార్త రజని, ఎంపిడిఓ కె బాల శంకరరావు, ఏఈ రవికుమార్, కార్యదర్శి కనగాల రవికుమార్, నాయకులు చింతా రవి, మాగంటి వినయ్ కర్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రెజ్లింగ్ పోటీలకు మైలవరం విద్యార్థులు



ప్రజాశక్తి-మైలవరం: రాష్ట్రస్థాయిలో జరిగే అండర్ 14 బాల బాలికల రెజ్లింగ్ పోటీలలో మైలవరం లక్కిరెడ్డి హనీమిరెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయిని కే కనకదుర్గ గురువారం తెలిపారు. ఈనెల 13వ తేదీన ఉమ్మడి కృష్ణాజిల్లాల అండర్ 17,14 బాల బాలికల రెజ్లింగ్ పోటీలు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగాయి అన్నారు. ఈ పోటీలలో అనిమిరెడ్డి పాఠశాలకు చెందిన అండర్ 14 విభాగంలో బి మౌనిక 41 కేజీలు, ఎం జయరత్న 63 కేజీల కేటగిరీలలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు అన్నారు. ఈ నెల 21న నున్న లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. వీరికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు వెంకయ్య, జయ రత్న, మౌనికలను అభినందించారు.

హైయర్ నూతన ఉత్పత్తుల ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: నెంబర్ వన్ బ్రాండ్ హైయర్ అప్లయెన్సెస్ నూతన ఉత్పత్తులను ఆవిష్కరించడంతో పాటు కొన్ని సంస్థలకు అసోసియేట్ స్పాన్సర్‌గనరా కూడా వ్యవహరిస్తుందని సంస్థ అధ్యక్షులు ఎన్.ఎస్. సతీష్ అన్నారు. ఎం.జి.రోడ్డులోని హైయర్ షోరూమ్‌లో ఆయన మాట్లాడారు. ఇటీవల కాలంలో ఎంతో మందిని ఆకట్టుకుంటున్న రియాలిటీ షో బిగ్ బాస్‌కు స్పాన్సర్‌గా కూడా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. హైయర్ అప్లయెన్సెస్ ఉత్పత్తులను ప్రతి ఒక్కరికీ పరిచయడం చేయడంతో పాటు ప్రతి ఇంటిలోనూ ఉండే విధంగా వివిధ సంస్థలతో భాగస్వాములై కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.

చవితి పందిళ్లకు అనుమతి తప్పనిసరి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: మండల పరిధిలో వినాయక పందిళ్లు, మండపాలు ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు ముందస్తు అనుమతులు పొందాల్సి ఉందని సీఐ పి.శ్రీను తెలిపారు. సింగిల్ విండో కౌంటర్ గ్రామీణ ప్రాంతానికి వర్తించే అవకాశం లేదని పేర్కొన్నారు. రెవెన్యూ అనుమతులు ఎమ్మార్వో కార్యాలయాలలో, పోలీస్ అనుమతులు విజయవాడ కమాండ్ కంట్రోల్ వద్ద, ఫైర్ అనుమతులకు కంట్రోల్ రూమ్ పక్కన గల ఫైర్ కంట్రోల్ ఆఫీసులో, విద్యుత్ అనుమతులకు విద్యుత్ కార్యాలయంలో అనుమతులు పొందాలని తెలిపారు. నిర్వాహకులు సమర్పించిన దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు పూర్తిగా పరిశీలించిన తర్వాత అనుమతులు మంజూరు చేస్తారని పేర్కొన్నారు.

చవితికి సిద్ధమైన గణనాథులు

ప్రజాశక్తి-భవానీపురం

ఈ నెల 18న జరుపుకోనున్న వినాయక చవితి వేడుకల కోసం పలు రూపాల్లో వినాయక విగ్రహాలు తుది మెరుగులు దిద్దుకుని అమ్మకానికి సిద్ధంగా వున్నాయి. నగర శివారు ప్రాంతాలైన సితార సెంటర్, గొల్లపూడి తదితర ప్రాంతాల్లో రాజస్థాన్‌కు చెందిన కార్మికులు గత మూడు నెలలుగా గణనాధుని బొమ్మల తయారీలో నిమగ్నమయ్యారు. చవితి దగ్గర పడుతుండటంతో ఇప్పటికే 3 నుంచి 15 అడుగుల వరకు వినాయక విగ్రహాలను తయారు చేసి సిద్ధంగా ఉంచారు.

బొమ్మల తయారీ ఇలా...

వినాయకుని బొమ్మలను 3 నుంచి 15 అడుగుల ఎత్తు వరకూ తయారు చేస్తున్నారు. బొమ్మల తయారీకి చాక్‌పీస్ పౌడర్, కర్రలు, కొబ్బరిపీచు ఉపయోగిస్తుంటారు. చివరగా రంగులు అద్ది తుది మెరుగులు దిద్దుతారు. పది అడుగుల బొమ్మ తయారు చేయాలంటే సుమారు 20 బస్తాల చాక్‌పీస్ పౌడర్ అవసరమవుతుంది. 50 కిలోల కర్రముక్కలు, కొబ్బరి పీచు వాడాల్సి ఉంటుంది. మూడు అడుగుల వినాయకుని విగ్రహం రూ.4 వేలు, నాలుగు అడుగులు రూ.6 వేలు, ఆరు అడుగులు రూ.8 వేలు, ఎనిమిది అడుగులు రూ.12 వేలు, పది అడుగులు రూ.18 వేలు, పన్నెండు అడుగుల విగ్రహం రూ.25 వేల వరకు అమ్ముతున్నట్లు బొమ్మల తయారీదారులు అనుమల కుమారస్వామి, ముఖేష్, బాబూలాల్ సోలంకి చెబుతున్నారు. పది అడుగుల ఎత్తు కలిగిన బొమ్మను పది మంది కార్మికులతో మూడు రోజుల్లో తయారు చేయవచ్చని, అయితే రోజుకు ఒక్కొక్కరికి కూలి రూ.600 ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. బొమ్మ తయారీకి ఉపయోగించే చాక్‌పీస్ పౌడర్‌ను రాజస్థాన్ నుంచి, కొబ్బరిపీచు పశ్చిమగోదావరి జిల్లాలోని పాలకొల్లు, అమలాపురం, తణుకు తదితర ప్రాంతాల నుంచి తెప్పించుకుంటామని

తుదిమెరుగులు దిద్దుకుంటున్న గణనాథుడు

చెబుతున్నారు. సుమారు 400 వరకు బొమ్మలు తయారు చేశామని, అయితే ధరలు పరిమాణాన్ని బట్టి నిర్ణయించామని, వీటి అమ్మకాలు అంతంతమాత్రంగానే వున్నాయని కార్మికులు వాపోతున్నారు. విగ్రహాలన్నీ అమ్మితేనే కష్టపడిన దానికి ఫలితం ఉంటుందని తయారీదరారులు చెబుతున్నారు. అందుకోసమే ప్రజల ఇష్టాలకు అనుగుణంగా వినాయకుని విగ్రహాలను వివిధ రూపాల్లో తయారు చేశామని చెప్పారు.

మున్సిపల్ కార్మికురాలిని ఢీకొన్న కారు

ప్రజాశక్తి-విజయవాడ : ఏడో డివిజన్ బందర్ రోడ్డు మాఫింగ్ చేస్తున్న ఆవుల మంద సుబ్బమ్మ అనే మున్సిపల్ పారిశుధ్య కార్మికురాలు గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది. దీంతో అటుగా వెళుతున్న డివైఎఫ్ఐ నాయకులు...ఏడో డివిజన్ శానిటరీ ఇన్స్పెక్టర్ వడ్డాది శ్రీనివాసరావుకు సమాచారం ఇచ్చారు. ఆయన వెంటనే సంఘటనా స్థలానికి హటాహుటిన చేరుకున్నారు. సిఐటియు తూర్పు సిటీ సెక్రెటరీ శీలం దాస్ ప్రమాదానికి గురైన సుబ్బమ్మను ఆ కారులోనే ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అయితే కొద్దిసేపటకి కారుతో ఢీకొట్టిన వ్యక్తి కారుతో సహా పరారయ్యాడు. దీంతో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకురాలు విజయలక్ష్మి సహాయంతో క్షతగాత్రురాలైన సుబ్బమ్మను ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు ఆమెను పరామర్శించారు. అనంతరం యూనియన్ సిటీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ప్రవీణ్ తదితరులు సుబ్బమ్మను పరామర్శించారు. అన్ని విధాలుగా యూనియన్ తరపున సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. మున్సిపల్ అధికారులు మెరుగైన వైద్యం అదించాలని, బాధ్యులను శిక్షించాలని ప్రవీణ్ డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కష్ణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షుడు జ్యోతిభాస్, నగర గౌరవ అధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్, నగర ప్రధాన కార్యదర్శి ఎం.డేవిడ్ తదితరులు ఫోన్లో మున్సిపల్ అధికారులతో, బాధితురాలితో మాట్లాడారు.

గణేష్ ఉత్సవాలకు పటిష్ట భద్రత

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ నగర పాలక సంస్థ, రూరల్ ప్రాంతాలలోని గణేష్ విగ్రహాల ఏర్పాటు, నిమ్మజ్జనాలకు సంబంధించి బందోబస్తును అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాటు చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతం చేయాలనీ సబ్ కలెక్టర్ అతిధి సింగ్ అధికారులను ఆదేశించారు. స్థానిక పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో గురువారం ఆమె అధ్యక్షతన గణేష్ నిమజ్జన ఏర్పాట్లు, బందోబస్తు పై రెవిన్యూ, పోలీస్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, విఎంసి, మెడికల్, ఫిషరీస్, విద్యుత్ తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 18 నుండి గణేష్ ఉత్సవాలు జరగనున్నాయని, ఈ ఉత్సవాలలో కార్పొరేషన్ పరిధి, రూరల్ పరిధిల్లో మూడు వేల విగ్రహాలు ఏర్పాటు చేసే అవకాశం ఉందన్నారు. కృష్ణవేణి ఘాట్, పవిత్ర సంగమం వద్ద నిమజ్జనానికి తగు ఏర్పాట్లు చేయాలని ప్రకాశం బ్యారేజి దిగువ భాగాన నిమజ్జనానికి సంబంధించిన ఘాట్ల వద్ద నీటి సమస్య ఉన్నందున విగ్రహాల నిజ్జనానికి వీలుగా నీటి మడుగులు, ర్యాంపులు ఏర్పాటు చేయాలని సబ్ కలెక్టర్ అతిథి సింగ్ ఆదేశించారు. ఈసమావేశంలో డిఆర్వో జి. వెంకటేశ్వర్లు, మున్సిపల్ కార్పొరేషన్, పోలీస్, రెవిన్యూ, మెడికల్, ఇరిగేషన్, విద్యుత్, ఆర్ అండ్ బి, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

రేంజ్ రోవర్ వెలార్ విడుదల

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

సరికొత్త టెక్నాలజీతో అత్యాధునికంగా రూపొందించిన రేంజ్ రోవర్ వెలార్ కారును మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు జెఎల్ఆర్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ అంబా రాజన్ ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా ఆధునిక డిజైన్‌లో తీసుకువచ్చిన రేంజ్ రోవర్‌ను జెఎస్ఆర్ ఇండియా సంస్థ అధికారికంగా విడుదల చేసినట్లు తెలిపారు. రేంజ్ రోవర్ వెలార్ అనేది ఆధునిక లగ్జరీ స్వచ్ఛమైన వ్యక్తీకరణతో పాటు, నూతన సాంకేతికతతో రూపొందించారని తెలిపారు. కొత్త రేంజ్ రోవర్ వెలార్ 2.0 లీటర్ పెట్రోల్ ఇంజన్, 184 కెడబ్ల్యు 365 ఎన్ఎం టార్క్ దీని ప్రత్యేకత అన్నారు. డీజిల్ ఇంజన్ 150 కె డబ్ల్యు 430 ఎన్ఎం టార్క్ కూడా ఉందని తెలిపారు. అన్ని డీలర్‌షిప్స్‌లో అందుబాటులో ఉందని తెలిపారు.

మట్టి విగ్రహాలే మేలు

ప్రజాశక్తి-తిరువూరు

వినాయక చవితి సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసిన విగ్రహాలకు బదులుగా మట్టితో తయారు చేసిన విగ్రహాలను వినియోగిస్తే పర్యా వరణానికి మేలు జరుగుతుందని జనవిజ్ఞానవేదిక (జెవివి) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. గంగాధర్ అన్నారు. స్థానిక సిద్ధా ర్థ ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో పర్యావరణహితంగా పండుగలు అనే అంశంపై జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. అనంతరం మట్టి ప్రతిమల ఆవశ్యకత తెలిపే కరపత్రాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెవివి నాయకులు ఎం.రాంప్రదీప్, డి.సుదర్శన్, బి.సైదులు, పాఠశాల ప్రిన్సిపాల్ యూ.చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

వేగంగా అంబేద్కర్ స్మృతివనం పనులు

మున్సిపల్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్రీలక్ష్మి

పనులను పరిశీలిస్తున్న శ్రీలక్ష్మి

ప్రజాశక్తి-విజయవాడ: నగరంలోని స్వరాజ్య మైదానంలో చేపట్టిన అంబేద్కర్ విగ్రహ స్మృతి వనం నిర్మాణ పనులను గురువారం మునిసిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మి, కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పరిశీలించారు. రాత్రి సమయాల్లో సైతం పనులను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులు, అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ పనుల వేగం పెంచుతున్నారు. నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షిస్తున్నారని శ్రీలక్ష్మి పేర్కొన్నారు. గ్రౌండ్స్ చుట్టూ ఉన్న ప్రదేశాలను, ఫుట్ పాత్లను, మరింత అందంగా బ్యూటిఫికేషన్ చేయాలనీ సంబంధిత అధికారులను ఆదేశించారు. అంబేద్కర్ స్మృతి వనం పనులు తుది దశకు చేరుకున్నాయన్నారు. నవంబర్ 26న స్మృతివనం ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రాజెక్టు ప్రపంచ పర్యాటకులను సైతం ఆకర్షించే వేదిక కానుందన్నారు. ఈపనులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, సూచనలు చేస్తున్నారని తెలిపారు. అంబేద్కర్ జ్ఞాపకాలను గుర్తు చేసుకునేందుకు వీలుగా డిజిటల్ మ్యూజియం, మినీ థియేటర్ నిర్మాణ పనులు పూర్తి కావచ్చాయని పేర్కొన్నారు. ప్రహరీ, మరికొన్ని అదనపు పనుల కోసం అదనంగా రూ.106 కోట్లకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని తెలిపారు. లైటింగ్, గ్రానైట్, పాత్వే, వాటర్ ఫౌంటైన్, వెహికల్ పార్కింగ్, ఎలక్ట్రిసిటీ, ల్యాండ్ స్కేపింగ్, గ్రీనరీ, సుందరీకరణ తదితర పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. రేయింబవళ్లు వందలాది కార్మికులు, భారీ యంత్రాలతో పనులు సాగేలా అధికారులు చర్యలు తీసుకున్నారని తెలిపారు. మంత్రుల సబ్ కమిటీ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ నిర్మాణ పనులను పరిశీలిస్తోందని శ్రీలక్ష్మి తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.